మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

విలేకరులు కావలెను
శ్రీచక్ర
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, తాలూకా, మండలాల్లో శ్రీ చక్ర తెలుగు దినపత్రికలో SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను. జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం.. ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
మీ..
డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

సంపుటి 10 | సంచిక 191 | కర్నూలు | శుక్రవారం ఆగష్టు 08 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# ప్రజలు ఛీత్కరించినా బుద్ధి మారదా

## తిరుపతి వైకాపా నేతల తీరుపై లోకేశ్ ఆగ్రహం

అమరావతి,ఆగస్ట్7(శ్రీచక్ర) : తిరుపతిలో వైకాపా మాజీ ఎమ్మెల్యే, తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి అనుచరుల తీరుపై మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. ప్రజలు ఛీత్కరించినా వైకాపా నేతల బుద్ధిమారడం లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు డాక్టర్ సుధాకర్ దగ్గర నుంచి డ్రైవర్ సుబ్రహ్మణ్యం డెడ్‌బాడీ డోర్ డెలివరీ వరకు దళితులపై దమనకాండ జరిపిన ఆ నేతలు.. ఇప్పుడూ అదే పంథా కొనసాగిస్తున్నారంటూ విరుచుకుపడ్డారు. తిరుపతిలో వైకాపా నేతలు ఓ యువకుడిపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు- తెలిపారు. ఇలాంటి దాడులకు ఏపీలో చోటు-లేదన్నారు. రప్పా రప్పా అంటే ఏపీ పోలీసులు రఫ్ఫాడిస్తారని హెచ్చరిస్తూ 'ఎక్స్'లో యువకుడిపై వైకాపా నేతల విచక్షణా రహితంగా దాడి చేస్తున్న వీడియోను పోస్టు చేశారు. బుధవారం రాత్రి తిరుపతిలోని శ్రీనివాసం వసతిగృహం




ఎదురుగా ఉన్న దుకాణం కాంట్రాక్ట్‌ను తనకు రాసివ్వాలంటూ వైకాపా సోషల్ మీడియా ఇన్‌ఛార్జి అనిల్ రెడ్డి దౌర్జన్యానికి దిగారు. పవన్ అనే యువకుడిని కిడ్నాప్ చేసి ఎంఆర్‌పల్లిలోని తన ఇంట్లో బంధించి తీవ్రంగా హింసించారు. యువకుడిని చితకబాదుతుండగా అనిల్ రెడ్డి స్నేహితులు తీసిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. భూమన కరుణాకర్‌రెడ్డి అనుచరుల ఆగడాలపై హోం మంత్రి అనిత తీవ్రస్థాయిలో స్పందించారు. రౌడీ రాజకీయం చేస్తూ ఉంటే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని, ఎంతటి వారైనా చట్టం ముందు సమానులేనన్నారు.

# మాకు మా రైతు ప్రయోజనాలే ముఖ్యం

## వారికి నష్టాన్ని కలిగించే విషయంలో రాజీపడబోం
## ట్రంప్ సుంకాలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక
## స్వామినాథన్ శతజయంతి ఉత్సవాల్లో ప్రసంగం

న్యూఢిల్లీ,ఆగస్ట్7(శ్రీచక్ర) : భారత్ తన అవసరాలు, ప్రజయోజనాల విషయంలో ఎలాంటి రాజీపడబోదని,ప్రధాని మోడీ స్పష్టం చేశారు. ఎవరి ఒత్తిళ్లకో లొంగి నడుచుకునేందుకు సిద్ధంగా లేదన్నారు. రష్యా చమురును కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై సుంకాలను రెట్టింపు చేశారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఇప్పటివరకు ఉన్న 25శాతం సుంకాలను 50శాతానికి పెంచుతున్నట్లు- ప్రకటించారు. ఈ పరిణామాలపై భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ పరోక్షంగా స్పందించారు. రైతుల ప్రయోజనాలపై ఎన్నటికీ రాజీపడే ప్రసక్తే లేదంటూ అమెరికాను ఉద్దేశిస్తూ గట్టిగా బదులిచ్చారు. దివంగత వ్యవసాయ.శాస్త్రవేత్త ఎం.ఎస్ స్వామినాథన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని దిల్లీలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమెరికాతో వాణిజ్యం, టారిఫ్‌ల అంశాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. రైతుల సంక్షేమమే మాకు అత్యంత ప్రాధాన్యం. రైతులు, మత్స్యకారులు, పాడి రైతుల ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో ఎన్నటికీ రాజీపడబోం. అలా చేయడం వల్ల మేం భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని మాకు తెలుసు. రైతుల ప్రయోజనాలను కాపాడటం కోసం వ్యక్తిగతంగా ఎంత చెల్లించేందుకైనా నేను సిద్ధమే. భారత్ సిద్ధమే అని మోదీ వ్యాఖ్యానించారు. ఎం.ఎస్.స్వామినాథన్ గౌరవార్థం స్మారక నాణెం, స్టాంపును కూడా విడుదల చేశారు. వ్యవసాయ ఉత్పత్తులు సహా భారతీయ వస్తువులపై సుంకాలను 50శాతానికి పెంచుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బుధవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. భారత్‌పై ఇప్పటికే 25 శాతం సుంకాలు విధించిన ట్రంప్ తాజాగా దాన్ని 50 శాతానికి పెంచిన సంగతి తెలిసిందే. అంతకుముందు ప్రకటించిన పాత 25శాతం సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. ఇక,




కొత్తగా విధించిన అదనపు 25శాతంసుంకాలను ఈ నెల 27 నుంచి అమలు చేస్తామని ట్రంప్ ప్రకటించారు. ఈ టారిఫ్‌లతో భారతీయ వస్త్ర పరిశ్రమ, ఆక్వా రంగం, తోలు ఉత్పత్తులపై వెంటనే ప్రభావం పడనుంది. ముఖ్యంగా రొయ్యలు, జంతు సంబంధ ఉత్పత్తులపై అదనపు భారం పడింది.

# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక చేనేతలు

## అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం ఏర్పాటు చేస్తా
## వ్యవసాయం తర్వాత అధికంగా ఉపాధి కల్పించేది వస్త్ర పరిశ్రమ
## మంగళగిరిలో 11వ జాతీయ చేనేత దినోత్సవంలో సీఎం చంద్రబాబు
## నేత కళాకారులకు అండగా నిలుస్తామన్న లోకేశ్

మంగళగిరి,ఆగస్ట్7 (శ్రీచక్ర) : భారతీయ శక్తి, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక చేనేతలు అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో ఏర్పాటు- చేసిన 11వ జాతీయ చేనేత దినోత్సవంలో సీఎం పాల్గొన్నారు. అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. నైపుణ్యం, సృజనాత్మకత కలయిక చేనేతలని, తెలుగుదేశం పార్టీకి నేతన్నలకు అవినాభావ సంబంధం ఉందన్నారు. నేతన్నలకు ఉపాధి కల్పించిన నేత ఎన్టీఆర్. వ్యవసాయం తర్వాత అధికంగా ఉపాధి కల్పించేది వస్త్ర పరిశ్రమ అన్నారు. 55,500 మంది చేనేత కార్మికులకు రూ.2లక్షలు చొప్పున రూ.27కోట్లు- రుణాలు ఇచ్చాం. 90,765 కుటు-ంబాలకు 100 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇచ్చాం అన్నారు. చేనేత కార్మికులకు తొలిసారిగా 50ఏళ్లకే పింఛన్ ఇవ్వాలని నిర్ణయించాం. చిన్న వయసులోనే అనారోగ్యం పాలవుతున్న పరిస్థితి.. అందుకే 50 ఏళ్లకే పింఛన్ తీసుకొచ్చాం అన్నారు. 50శాతం సబ్సిడీతో మర మగ్గాలకు రూ.80కోట్లు- ఖర్చు పెట్టాం. ఈ నెల నుంచే 200యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తామని హామీ ఇస్తున్నాం. మరమగ్గాలకు 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తాం. ఉచిత విద్యుత్ వల్ల 93 వేల కుటుంబాలకు లబ్ధి కలుగుతుంది. చేనేతలకు ఎంత ఇచ్చినా తక్కువే అవుతుందని చంద్రబాబు అన్నారు. మంగళగిరి నియోజకవర్గంలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరి ఆటోనగర్‌లోని వీవర్ శాల వద్ద నిర్వహించిన 11వ జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో సీఎం చంద్రబాబుతో కలిసి మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా వీవర్ శాలలో ఏర్పాటు-చేసిన చేనేత ఉత్పత్తుల స్టాళ్లను, వీవర్ శాలలో మగ్గాలు, చేనేత వస్త్రాలను మంత్రి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు-చేసిన సభలో 'జై చేనేత' అంటూ మంత్రి నారా లోకేష్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.మంగళగిరి నియోజకవర్గంలో జాతీయ చేనేత దినోత్సవం జరుపుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నా. అందరూ చేనేతలను కార్మికులని అంటారు. కానీ చేనేత కార్మికులు పడుతున్న కష్టాలు నేను నేరుగా చూశాను. దారానికి రంగు దగ్గర నుంచి మగ్గాలపై చీర నేసే వరకు అహర్నిశలు శ్రమిస్తారు. అద్భుతమైన డిజైన్స్ రూపొందిస్తారు. అందుకే నేతన్నలందరినీ నేను చేనేత కళాకారులని ఈ సందర్భంగా పిలుస్తున్నాను. 2019లో 21 రోజుల ముందు టీడీపీ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చా. 5,300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. కానీ మంగళగిరి పట్టణం నాకు ఆనాడు 7వేల మెజార్టీ ఇచ్చింది. ఆనాడే నిర్ణయించాను.. చేనేత సోదరులు నా సొంత కుటుంబ సభ్యులని. ఓడిపోయిన మొదటి రోజు బాధ, ఆవేదన కలిగింది. రెండో రోజు నుంచి ఆ బాధ, ఆవేదన నాలో కసి పెంచింది. ఐదేళ్లు ఇక్కడే పనిచేసి ప్రజలకు దగ్గర కావాలని నిర్ణయించుకున్నానని అన్నారు. ప్రతిపక్షంలో ఉంటూ మంగళగిరి నియోజకవర్గ ప్రజల కోసం 26 సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. మంగళగిరిలో పద్మశాలీ సోదరులకు రెండు కులవృత్తులు ఉంటాయి. ఒకటి చేనేత, రెండోది స్వర్ణకార వృత్తి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేనేత సోదరులను ప్రోత్సహించేందుకు 873 రాట్నాలు ఆనాడు ఉచితంగా అందించాం. కరోనా సమయంలో చేనేతలకు కావాల్సిన మందులు, ఆక్సిజన్ సిలిండర్లు అందించాం. చేనేతల ఇబ్బందులు స్వయంగా చూసి వీవర్ శాల ఏర్పాటు-చేయడం జరిగింది. ఈ రోజు డిజైన్ ల దగ్గర నుంచి ఆధునిక మగ్గాలు, టాటా తనేరా సంస్థతో ఒప్పందం, మార్కెట్ లింకేజీ చేసి చేనేత సోదరులకు ఆదాయం 30 శాతం పెంచాం. కానీ నేను ఆనందంగా లేను. వారి ఆదాయం రెట్టింపు చేయాలనే లక్ష్యం పెట్టుకున్నాం. స్వర్ణకారుల కోసం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు లక్ష్మీ నరసింహ స్వర్ణకారుల సంక్షేమం సంఘం ఏర్పాటు-చేశాం. వారికి ఆరోగ్య బీమా, మెరుగైన పనిముట్లు-, ఆర్థికసాయం అందజేయడం జరిగింది. యువగళం పాదయాత్రలో ప్రొద్దుటూరు, ధర్మవరం, మంగళగిరి, ఉప్పాడలో నేను చేనేతలను నేరుగా కలుసుకున్నా. వారు పడుతున్న ఇబ్బందులు చూశా. చేనేత సోదరులను దత్తత తీసుకుంటు-న్నానని ఆనాడు చెప్పా. కొంతమంది ఎగతాళి చేశారు. కానీ నా




ఆలోచన ఒక్కటే. చేనేత రంగాన్ని పెద్దఎత్తున ప్రోత్సహించాలి, వారి ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే లక్ష్యంతో నేను దత్తత తీసుకుంటానని ఆనాడు చెప్పా. ప్రభుత్వ పథకాలతో పాటు- డిజైన్లు, మోడరన్ కలర్స్, స్కిల్లింగ్, మార్కెట్ లింకేజీ, ప్రమోషన్.. ఇవన్నీ చాలా అవసరం. అందుకే నేను మంగళగిరి చేనేత కళాకారుల వస్త్రాలను పెద్దఎత్తున ప్రమోట్ చేస్తున్నాం. కుటు-ంబపరంగా మేం పెళ్లికి వెళితే అక్కడ మేం ఇచ్చే చీర కూడా మంగళగిరి చేనేత చీరనే. నేను ప్రధాని, ఇతర రాష్ట్ర, జాతీయ నేతలను కలిసినప్పుడు ఇచ్చేది మంగళగిరి చేనేత శాలువానే. బ్రాహ్మణి మంగళగిరి చేనేత చీర కట్టిన తర్వాత చాలా వైరల్ అయింది. ఒకే ఒక్క షాపులో, అదే రంగు చీర 98 మంది కొనుగోలు చేశారు. మంగళగిరిని మా గుండెల్లో పెట్టుకున్నాం. నేను యువగళంలో చేనేత సోదరులకు కొన్ని హామీలు ఇచ్చా.

# పులివెందుల రౌడీయిజం పెరిగింది

## తిరుపతి ఘటనపైచర్యలకు మంత్రి అనగాని ఆదేశం



అమావతి,ఆగస్ట్7 (శ్రీచక్ర) : పులివెందుల ప్రజలు రౌడీయిజం మాకు వద్దని కూటమి ప్రభుత్వం వైపు నడుస్తున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ప్రశాంతమైన తిరుపతిలో రౌడీయిజం చేయడం కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని ఆదేశించామన్నారు. బైక్ అద్దెకు తీసుకుని డబ్బులు ఇవ్వలేదని వైసీపీ నేతలు పవన్ అనే యువకుడిని దారుణంగా కొట్టారు.. గతంలో కూడా డాక్టర్ సుధాకర్, దళిత యువకుడిని చంపి డోర్ డెలివరీ చేశారు అని ఆరోపించారు. దాడి చేసినా వైసీపీ నేతలు అనిల్ రెడ్డి, జగదీష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి ఇంట్లో దాకున్నారు.. భూమన ఇంట్లో ఉంటే వారిని పోలీసులు అరెస్టు చేశారు అని మంత్రి అనగాని పేర్కొన్నారు. అయితే, దళితులపై వైసీపీ నేతల దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని అనగాని సత్యప్రసాద్ తెలిపారు. భూమన అనుచరులు ప్రజలపై దాడులు చేస్తున్నారు.. ఒక దళిత యువకుడ్ని బంధించి కొట్టారు..

# చేనేతలకు పెద్దపీట వేసిన చంద్రబాబు

## హామీ మేరకు మరమగ్గాలకు ఉచిత విద్యుత్
## మంగళగిరి సభలో మంత్రి సవిత

మంగళగిరి,ఆగస్ట్7(శ్రీచక్ర) : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేనేతలకు పెద్దపీట వేయటంతో 2014-2019 కాలంలో చేనేతలకు స్వర్ణయుగంగా గడించిందని మంత్రి సవిత అన్నారు. నందమూరి తారక రామారావు నుంచే చేనేతలను తెలుగు దేశం పార్టీ అక్కున చేర్చుకుందన్నారు. కానీ 2019-2024 మధ్యలో గత ప్రభుత్వం చేనేతల సంక్షేమానని పట్టించుకోకుండా రోడ్డున పడవేయటంతో చాలా సమస్యలు ఎదుర్కోన్నారని, చాలా మంది అత్మహత్యలు చేసుకున్నాం౦న్నారు. ఎన్నికల సమయంలో నారా చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్, పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఎర్పడిన వెంటనే చేనేతలను అక్కున చేర్చుకున్నారన్నారు. చేనేతల కుటుంబాలు ఎంతో కష్ట జీవులని, నూలు పోగులకు వస్త్రాలుగా తయారు చేసి మనుషుల మానాన్ని కాపాడుతు న్నారన్నారని వారికి




అవసరమైన అన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి నారా లోకేష్ నిరంతరం సూచనలు అందిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు చేనేతలకు మగ్గాలు ఉన్న వారికి 200 యూనిట్లు-, మరమగ్గాలు ఉన్నవారికి 500 యూనిట్లు- ఉచిత విద్యుత్‌ను అమలు చేయటం జరుగుతుందన్నారు. దీని వలన మగ్గాలు ఉన్న వారకి సంవత్సరానికి రూ.15,000 వరకు, మరమగ్గాలు ఉన్న వారికి రూ.30,000 వరకు ప్రభుత్వం అసరా అందింస్తుందన్నారు. చేనేత వస్త్రాలకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాల కోసం ప్రతి నెల ఎగ్జిబిషన్లు, కార్పోరేట్ సంస్థలతో ఎంవోయులు ఏర్పాటు- చేస్తున్నామని, నైపుణ్యాల అభివృద్ధికి శిక్షణ కార్యక్రమాలు, చేనేత క్లస్టర్లు అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ సూపర్ సిక్స్ పథకాల ద్వారాను చేనేత కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవం రోజు కేవలం ఒక వృత్తి ని మాత్రమే కాదు- మన సంస్కృతిని, మన సంప్రదాయాన్ని, గౌరవించుకుంటున్నామన్నారు.

# కళాకారుల సృజనాత్మకతకు ఆలంబన..చేనేత

## చేనేత కళాకారులకు ఊతమిచ్చేలా నిర్ణయాలు
## డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్

అమరావతి,ఆగస్ట్7 (శ్రీచక్ర) : చేనేత... మన దేశ సంస్కృతికి, స్వాతంత్ర్య ఉద్యమ భావనలకు, మన కళాకారుల సృజనాత్మకతకు ఆలంబనగా నిలిచిందని డిప్యూటి సిఎం పవన్ కళ్యాన్ అన్నారు. నేడు జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కళాకారులకు హృదయపూర్వక శుభాకాంక్షలు. మన దేశంలో ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించే అసంఘటిత



రంగాలలో చేనేత ఒకటి. ఈ రంగానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఊతమిస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో జరిగిన కేబినెట్ సమావేశంలో చేనేత రంగానికి లబ్ధి చేకూరేలా నిర్ణయాలు తీసుకున్నాము. నేత మగ్గాలకు 200 యూనిట్లు-, మర మగ్గాలకు 500 యూనిట్లు- వరకూ ఉచిత విద్యుత్తు అందిస్తుంది. సొసైటీలనుచి ఆప్కో కొనేవాటికి జీఎస్టీపై 5శాతంరాయితీ అమలు చేయడంతోపాటు- త్రిఫ్ట్ ఫండ్ ఏర్పాటు-కు నిర్ణయం తీసుకోవడమైందని అన్నారు. ?చేనేత రంగానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటు-ంది. చేనేత వస్త్రాలు వినియోగం పెంచే దిశగా ప్రచార కార్యక్రమాలు పెంపొందిస్తాము. యువత వారానికి ఒకసారి చేనేత వస్త్రాలను ధరిస్తే ఆ రంగంపై ఆధారపడ్డవారికి ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని పవన్ సూచించారు.

# సంపాదకీయం

## గ్రేట్ అమెరికానా... గ్రేవ్ అమెరికానా...

మేక్ అమెరికా గ్రేట్ అగైన్‘ నినాదంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై భారీగా ప్రతీకార సుంకాలు విధిస్తున్నారు. తమ దేశ ఆర్థిక పరిస్థితి మెరుగుపర్చుకోవాలని చూస్తున్నారు. ఎవడేమైపోతే నాటకేంటి అనుకుంటూ.. మిత్ర దేశాలను శత్రువుగా మార్చుకుంటున్నారు. ఇప్పటికే భారత్, చైనా వంటి దేశాల నుంచి దిగుమతులపై 25 శాతం వరకు సుంకాలు విధించారు. అయితే, ఈ ధోరణి అమెరికా ఆర్థిక వ్యవస్థపై విపరీత పరిణామాలను కలిగించే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ సుంకాలు అమెరికా స్టాక్ మార్కెట్లను దెబ్బతీసిన దాఖలాలు ఇప్పటికే కనిపించాయి, దీర్ఘకాలంలో ఇవి ఆర్థిక సంక్షోభానికి దారితీసే ప్రమాదం ఉంది. 25 శాతం సుంకాలు విధించడం వల్ల దిగుమతి వస్తువుల ధరలు గణనీయంగా పెరుగుతాయి, దీని ఫలితంగా అమెరికాలో ద్రవ్యోల్బణం స్వల్పకాలంలో 2.4 శాతం, దీర్ఘకాలంలో 1.2 శాతం పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ ధరల పెరుగుదల సామాన్య అమెరికన్లపై ఏడాదికి సుమారు రూ. 2 లక్షల అదనపు ఖర్చును మోపుతుంది. దిగుమతులు తగ్గినప్పటికీ, అమెరికా సొంతంగా ఈ వస్తువులను ఉత్పత్తి చేయలేకపోతే, అధిక ధరలకు దిగుమతులు చేసుకోవడం తప్పనిసరి అవుతుంది. ఈ భారం అమెరికా వినియోగదారులపైనే పడుతుంది, జేపీమోర్గాన్‌చేజ్ ఇన్‌స్టిట్యూట్ అంచనా ప్రకారం, ఈ సుంకాల వల్ల అమెరికా కంపెనీలపై సుమారు రూ. 7 లక్షల కోట్ల భారం పడవచ్చు. ఈ ఒత్తిడిని తట్టుకోవడానికి కంపెనీలు రెండు మార్గాలను ఎంచుకోవచ్చు. ఒకటి, వస్తువుల ధరలను పెంచడం.. రెండు, లాభాలను తగ్గించుకోవడం. ధరలు పెంచితే, వినియోగదారులపై భారం మరింత పెరుగుతుంది, లాభాలు తగ్గితే, కంపెనీల ఆర్థిక స్థిరత్వం దెబ్బతింటుంది. ఈ రెండు పరిస్థితులు అమెరికా ఆర్థిక వృద్ధిపై ప్రతికూల ప్రభావితం చూపుతాయి. ట్రంప్ సుంకాలకు ప్రతిగా ఇతర దేశాలు కూడా అమెరికాపై ప్రతీకార సుంకాలు విధించే అవకాశం ఉంది. ఇది అమెరికా ఎగుమతులను తగ్గించి, ఆర్థిక వ్యవస్థలో కీలక రంగాలను బలహీనపరుస్తుంది. నిపుణుల అంచనా ప్రకారం, అంతర్జాతీయ వాణిజ్యం 50 శాతం వరకు క్షీణించవచ్చు. అమెరికా ఎగుమతులు తగ్గడం వల్ల ఉపాధి అవకాశాలు, ఆర్థిక ఉత్పత్తి, మొత్తం జీడీపీపై తీవ్రమైన ప్రభావం పడుతుంది. ఈ వాణిజ్య యుద్ధం అమెరికా ఆర్థిక వ్యవస్థను మరింత ఒత్తిడిలోకి నెట్టవచ్చు. సుంకాల వల్ల జీడీపీ తగ్గడం, ద్రవ్యోల్బణం పెరగడం వల్ల అమెరికన్ డాలర్ విలువ బలహీనపడే అవకాశం ఉంది. కొందరు నిపుణులు డాలర్ విలువ 50 శాతం వరకు తగ్గవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంలో బ్రిక్స్ దేశాలు (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా) స్వంత వాణిజ్య కరెన్సీని అభివృద్ధి చేసే అవకాశం ఉంది, ఇది డాలర్‌ను ప్రపంచ రిజర్వ్ కరెన్సీగా ఉన్న స్థానం నుంచి దిగజార్చవచ్చు. ఇది అమెరికా ఆర్థిక వ్యవస్థకు దీర్ఘకాలిక నష్టం కలిగిస్తుంది. దీంతో గ్రేట్ అమెరికా కాస్త గ్రేవ్(శ్మశానం) అమెరికాగా మారే ప్రమాదం ఉంది అమెరికా అధ్యక్షుడు.. ప్రస్తుత అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ తన అసహనం మరోసారి చూపించారు. భారత్‌పై ఇప్పటికే విధించిన 25 శాతం దిగుమతి సుంకాలను రెట్టింపు చేస్తూ.. వాటిని 50 శాతానికి పెంచనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. ఈ ప్రకటన భారత్‌కు ఆర్థికంగా భారీ షాక్‌గా మారనుంది. వైట్‌హౌస్‌కు చెందిన వర్గాల ప్రకారం.. రష్యా నుంచి భారత్ భారీగా చమురు దిగుమతి చేస్తోందన్న కారణంతో ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అమెరికా విధించిన ఆంక్షలను పక్కనబెట్టి, భారత్ రష్యాతో వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తోందన్నదే ప్రధాన కారణంగా పేర్కొంటున్నారు. భారతీయ ఉత్పత్తులపై 50 శాతం దిగుమతి సుంకం విధిస్తే.. టెక్స్‌టైల్, ఆటోపార్ట్స్, కెమికల్స్, స్టీల్, ఫార్మాస్యూటికల్స్ వంటి రంగాలు తీవ్రంగా ప్రభావితమవుతాయి. ఇప్పటికే అమెరికా మార్కెట్‌లో పోటీ పెరుగుతున్న నేపథ్యంలో, ఈ సుంకం పెంపుతో భారత దిగుమతులు మరింత ధర పెరిగి, వినియోగదారులకు దూరమవుతాయి. ట్రంప్ నిర్ణయం అంతర్జాతీయ రాజకీయ వర్గాల్లో కూడా చర్చనీయాంశంగా మారింది. రష్యా?ఉక్రెయిన్ యుద్ధంతో ఇప్పటికే ప్రపంచ వాణిజ్యంలో గందరగోళం నెలకొన్న సమయంలో, భారత్‌పై ఈ విధమైన ఆర్థిక ఒత్తిడిని పెంచడం ప్రస్తుత పరిణామాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇందుకు సంబంధించి అధికారికంగా భారత ప్రభుత్వం నుంచి స్పందన ఇంకా రాలేదు. అయితే గతంలో కూడా ఇలాంటి పరిస్థితుల్లో భారత్ సంయమనం పాటిస్తూ వ్యూహాత్మకంగా వ్యవహరించిన సందర్భాలున్నాయి. తాజా నిర్ణయం నేపథ్యంలో కూడా కేంద్రం ఆర్థిక, విదేశాంగ శాఖలు తగిన చర్యలు తీసుకుంటాయని భావిస్తున్నారు. ట్రంప్ మరోసారి తన 'అమెరికా ఫస్ట్' విధానాన్ని పదిమార్లు బలంగా వెల్లడించారు. అయితే ప్రపంచ మిత్ర దేశాలతో సంబంధాలు పాడుచేయడం ఎంతవరకు సరైన విధానమో అనేది ప్రశ్నార్థకంగా మారింది. భారత్‌పై పెరిగిన ఈ సుంక భారం.. రెండు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలకు గండికొడతుందా? లేక భారత్ వ్యూహాత్మకంగా దీన్ని అధిగమిస్తుందా? అన్నది చూడాల్సి ఉంది

# ఆరాధన ఉత్సవాల భద్రత ఏర్పాట్లను పరిశీలించిన... జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్








మంత్రాలయం, ఆగస్టు 7,(శ్రీచక్ర) ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి సప్త ఆరాధన రాత్రోత్సవాల ఏర్పాట్లను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పరిశీలించారు. గురువారం మఠం పరిసర ప్రాంతాలు,తుంగభద్ర నదీతీరం,ఉత్సవాలకు చేస్తున్న ఏర్పాట్లను మంత్రాలయం పోలీసు అధికారులతో కలిసి పరిశీలించారు. 8వ తేదీ శుక్రవారం నుంచి 14వ తేదీ గురువారం వరుకు జరుగు శ్రీ రాఘవేంద్రస్వామి 354వ,సప్త రాత్రోత్సవాల సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.భక్తులు,చిన్నపిల్లలు, ప్రజలు తుంగ భద్ర నది వరద ఎక్కువగా ఉన్నప్పుడు నదిలోకివెళ్ళకుండా అప్రమత్తం చేయాలని పోలీసులకు తగు సూచనలు తెలియజేశారు.తుంగభద్రానదీతీరంలో పోలీసులు మఠం సిబ్బంది 24 గంటలు జాగ్రత్తగా బందోబస్తు నిర్వహించాలని సూచించారు. బందోబస్తు ఏర్పాట్ల లో భాగంగా తుంగభద్ర నది లో ప్రవాహం ఎక్కువగా ఉండడం వలన పోలీసులు ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లను , ట్రాఫిక్ పార్కింగ్ ప్రదేశాలు, క్యూలైన్ లు, విఐపిల ప్రోటోకాల్ గురించి జిల్లా ఎస్పీ కి మంత్రాలయం సిఐ రామంజులు,ఎస్ఐ శివాంజల్ లు వివరించారు.ఎమ్మిగనూరు సబ్ డివిజన్ డిఎస్పీ భార్గవికి, మంత్రాలయం సీఐ రామాంజులు, ఎస్సై శివాంజల్ పోలీసులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు , సలహాలు తెలిపారు.అనంతరం వాహనాల పార్కింగ్ స్థలం, శ్రీ మఠంలో భక్తులకు ఏర్పాట్లు తదితర ప్రాంతాలను ఆయన పరిశీలించారు .లక్షలాదిగా తరలివస్తున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని డిఎస్పీ భార్గవి, సిఐ రామానీజులు, ఎస్ఐ శివాంజల్ లకు ఆదేశాలు జారీ చేశారు.

## శ్రావణ మాసం సందర్భంగా తితిదే ప్రత్యేక కార్యక్రమాలు





కర్నూలు, ఆగస్టు 7 (శ్రీచక్ర): పవిత్ర శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని ఈ నెల 9వ తేదీ శ్రావణ పౌర్ణమి గురువారం కర్నూలు శివారులోని గోదా రంగనాథ స్వామి దేవస్థానం, గోదా గోకులం నందు, నంద్యాల జిల్లా కోవెలకుంట్ల మండలం రేవనూరు గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నందు రక్షాబంధన కార్యక్రమం,16వ తేదీ కృష్ణాష్టమి సందర్భంగా కల్లూరు మండలం పెద్దటేకూరు గ్రామంలోని శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి దేవస్థానం మరియు గోశాల, నంద్యాల పట్టణం పద్మావతి నగర్ లోని శ్రీకృష్ణ మందిరం, రేవనూరులోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం, ఆదోని శ్రీకృష్ణ మందిరం నందు గోపూజ కార్యక్రమాలను ఉదయం 8 గంటలకు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన బ్యానర్లను గోదా గోకులం నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పవిత్ర కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గోదా గోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్తా, ట్రష్టి పల్లెర్ల నాగరాజు, బాల సుధాకర్, వేముల జనార్ధన్, తల్లం సురేష్, పాలాది సుబ్రహ్మణ్యం, తుమ్మెపల్లి శ్రీనివాసరావు, లింగం రవి, మహేశ్వర రెడ్డి, ఇటికాల పుల్లయ్య, భీమిశెట్టి ప్రకాష్, చిత్రాల వీరయ్య, దత్త కృపాలయం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పుష్కరిణిలో తెప్పోత్సవం ట్రైల్ రన్



మంత్రాలయం, ఆగస్టు 7,(శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం ఆధ్వర్యంలో నూతన ఏర్పాటు చేసిన పుష్కరిణిలో గురువారం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థలు మఠం అధికారులు, సిబ్బందితో కలిసి తెప్పోత్సవం ట్రైల్ రన్ చేశారు. శ్రీ రాఘవేంద్ర స్వామి 354 సప్త ఆరాధన మహోత్సవాల్లో భాగంగా 8 నుంచి 14 వరకు ఆరాధన మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఉత్సవాలు సందర్భంగా రెండవ రోజు 9వ తేదీ శనివారం శ్రీ ప్రహ్లాద రాయలను నూతనంగా నిర్మించిన పుష్కరిణిలో తెప్పోత్సవం నిర్వహించి పుష్కరిణి మధ్యలో నిర్మించిన మంటపంలో ప్రత్యేక పూజలు చేసి వైభవంగా తెప్పోత్సవం నిర్వహిం చునున్నారు. ఉత్సవ మహోత్సవం తిలకించేందుకు వివిధ రాష్ట్రాల నుంచిఅధిక సంఖ్యలో పాల్గొన నున్నా రు.ట్రైల్ రన్ తెప్పోత్సవంలో శ్రీ మఠంజోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్, ప్రిన్సిపాల్ వాదిరాజాచార్, ప్రకాష్ స్వామి, పండితులు పాల్గొన్నారు.



## రంగరాయరరెసిడెన్సీ అతిథి గృహాన్ని ప్రారంభించిన రాంపురం రెడ్డి సోదరులు






మంత్రాలయం ,ఆగస్టు 7, (శ్రీచక్ర) : మంత్రాలయంలో ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా నూతనంగా నిర్మించిన రంగరాయరరెసిడెన్సీ అతిథి గృహాన్ని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి , టీటిడి పాలక మండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి గురువారం ప్రారంభించారు. ముందుగా వారికి ఉప సర్పంచ్ హోటల్ పరమేష్ స్వామి, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, రాము, వీరారెడ్డి, రాఘవేంద్ర, ఏటీఎం భీమేష్, చెట్నేహాళ్ళి మల్లికార్జున ఆధ్వర్యంలో మేళా తాళాల మధ్య ఘన స్వాగతం పలికారు. దేవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పెద్దాయన టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి కి, ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి కి శాలువ కప్పి, అలాగే వైఎస్సార్ నేతలు భీంరెడ్డి , విశ్వనాథ్ రెడ్డిలకు పూలమాలలు వేసి శ్రీశైలం మల్లికార్జున స్వామి శేష వస్త్రం కప్పి స్వామి వారి మెమెంటో అందజేసి సన్మానించారు. మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని వారి సూచించారు.

## టీజీవి కళాక్షేత్రం నూతన కార్యవర్గం

### గౌరవ చైర్మన్గా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్





కర్నూలు, ఆగస్టు 7(శ్రీచక్ర): నగరంలోని సి క్యాంప్ సెంటర్లో ఉన్న టీజీవి కళాక్షేత్రంలో టీజీవి కళాక్షేత్రం సర్వస్వభ్య సమావేశం గౌరవ చైర్మన్ , రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం జరిగింది .ఈ సందర్భంగా టీజీవి కళాక్షేత్రం నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు . టీజీవి కళాక్షేత్రం గౌరవ చైర్మన్గా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్, గౌరవ సలహాదారులుగా పారిశ్రామికవేత్త బివి రెడ్డి, రవీంద్ర విద్యాసంస్థల అధినేత పుల్లయ్య, మాంటిసోరి విద్యాసంస్థల అధినేత రాజశేఖర్, అధ్యక్షులుగా పత్తి ఓబులయ్య, కార్యదర్శిగా యాగంటి ఈశ్వరప్ప, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా మహమ్మద్ మియా, దాశెట్టి శ్రీనివాసులు, కోశాధికారిగా రామస్వామి ,సంయుక్త కార్యదర్శులుగా సంగా ఆంజనేయులు, ఇన యతుల్లా, శివయ్యలతో పాటు మరో 9 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టీజీవీ కళాక్షేత్రం గౌరవ చైర్మన్, రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ టీజీవి కళాక్షేత్రం నూతన కార్యవర్గం సంస్థ కార్యక్రమాలను మరింత ఉన్నతంగా ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు .ప్రస్తుతం ఎంపిక చేసిన కార్యవర్గం కు తోడు రానున్న రోజుల్లో కష్టపడి పని చేసే వారిని చేర్చుకుంటామని వివరించారు .టిజీవి కళాక్షేత్రం అభివృద్ధికి నూతన కమిటీ కృషి చేయాలని కోరారు. అనంతరం గౌరవ సలహాదారులు బివి రెడ్డి, జి పుల్లయ్య ,కేఎన్వి రాజశేఖర్ తదితరులు మాట్లాడుతూ కర్నూలు నగరంలో టీజీపీ కళాక్షేత్రం ద్వారా కలలు కళాకారులను రాజ్యసభ మాజీ సభ్యులు ప్రోత్సహించడం అభినందనీయమని తెలియజేశారు. కళాక్షేత్రం నూతన కమిటీలో తమకు అవకాశం కల్పించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. సంస్థ అభివృద్ధికి తమ సలహాలు సూచనలు ఎప్పటికప్పుడు అందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టీజీవి కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

### సీనియర్ చేనేత కార్మికులకు సత్కారం, జ్ఞాపికలు,ప్రశంసాపత్రాలు అందజేత





వేంకటగిరి,ఆగస్టు 07(శ్రీచక్ర):జాతీయ చేనేత దినోత్సవాన్ని బొప్పాపురం బీసీ కాలనీలో శ్రద్ధతో నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత రంగంలో ఎంతో కాలంగా సేవలందిస్తున్న సీనియర్ చేనేత కళాకారులను ఘనంగా సత్కరించారు. వారికి ప్రశంసాపత్రాలు ,జ్ఞాపికలు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ దేవాంగ అభ్యుదయ సేవా సంఘం,యారాసి శంకర్ రావు జ్ఞాపకార్థం,యారాసి ఈశ్వర్ రావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు కన్వీనర్ గుత్తి త్యాగరాజు,దక్షిణ భారత ఉపాధ్యక్షుడు మన్నెముద్దు శ్రీనివాసులు,రాష్ట్ర పతి అవార్డు గ్రహీత సజ్జ వీరయ్యలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేనేత కళను కాపాడుకోవడం ,ప్రోత్సహించడం,ఈ సంప్రదాయ వృత్తిని వచ్చే తరం వరకు తీసుకెళ్ళాలి అంటే యువతలో ఆసక్తిని పెంచాలి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉచిత విధ్యుత్ అందించడం, జి ఎస్ టి రాష్ట్ర ప్రభుత్వం భరించడం, త్రిఫ్ట్ ఫండ్ కు నిధులు, పై హర్షం ప్రకటించారు. యారాసి ఈశ్వర్ రావు మాట్లాడుతూ చేనేతలు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు. చేనేత నైపుణ్యానికి, కళను కాపాడటంలో చేసిన కృషికి, తన తండ్రి జ్ఞాపకార్థం,సీనియర్ చేనేత లను సత్కరిం చామని అన్నారు. శేషగిరి మాట్లాడుతూ చేనేత లకు రాష్ట్ర ప్రభుత్వం 25000/-ప్రకటించడం పై, చేనేతల పక్ష పాతి అని మరోసారి రుజువయింది అన్నారు. ప్రజలు అందరూ చేనేత వస్త్రాలు ధరించి, చేనేత లకు ఉపాధి అందించాలని కోరారు. "ప్రాచీన కాలం నుండి చేనేతకు ఉన్న ప్రాధాన్యతను గుర్తుచేస్తూ,ఈ రంగంలో పనిచేస్తున్న వృత్తిదారులకు ప్రోత్సాహం ఇవ్వాలన్నదే మా ఉద్దేశం" అని తెలి పారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వహకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండారు ఈశ్వరయ్య, రమణయ్య,మునిరఘు,యు గంధర్,శివ,శ్రీనివాసులు ,వాసు,నిరంజన్,మాజీ వార్డు మెంబెర్ దయ తదితరులు పాల్గొన్నారు.

# పారిశ్రామికవేత్తలు మార్గదర్శకులు కండి

## నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ విజ్ఞాపన



కల్లూరు, ఆగస్టు 7(శ్రీచక్ర): నగరంలో పారిశ్రామిక వేత్తలు పేద ప్రజల అభ్యున్నతికి సహకారం అందించాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ కోరారు. బుధవారం కల్లూరు ఇండస్ట్రీయల్ ఎస్టేట్ ఏపిఐఐసి కార్యాలయం వద్ద పారిశ్రామిక వేత్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదరిక నిర్మూలన కోసం రూపొందించిన పీ4 కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలుపరిచేందుకు పారిశ్రామికవేత్తలు సహకరించాలని కోరారు. అన్ని రంగాల్లో ముందున్న సంపన్నులు పీ4 కార్యక్రమంలో మార్గదర్శకులుగా నమోదు చేసుకుని, వెనుకబడిన కుటుంబాలకు చేయూత నివ్వాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, నోడల్ అధికారులు వాజిద్, మన్సూర్, సుహైల్, రాజు తదితరులు పాల్గొన్నారు

# అదనపు పోలింగ్ కేంద్రాలపై అభిప్రాయం తెలుపండి

## రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఆర్వో సూచన



కర్నూలు, ఆగస్టు 7(శ్రీచక్ర): కర్నూలు నియోజకవర్గ పరిధిలో ప్రస్తుతం ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద అదనంగా మరో 60 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు రూపొందించిన ప్రతిపాదనలపై తమ అభిప్రాయాలను తెలుపాలనిరిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ పి.విశ్వనార్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. గురువారం నగరపాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అదనపు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, రాజకీయ పార్టీల ప్రతినిధులను సూచనలిస్తే పరిగణలోకి తీసుకుంటామని చెప్పారు. ఓటర్ల సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహశీల్దార్ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఏపీఎస్డీసీఎల్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి





పులివెందుల, ఆగస్టు 7(శ్రీచక్ర): పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల సందర్భంగా ఎలక్షన్ ఇంఛార్జ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి పులివెందుల మండలంలోని పోట్రాయిన్ పేట, కానేపల్లి గ్రామాలలో గురువారం ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి ఓటర్లతో... ఎన్డీయే కూటమి జేపీటీసీ అభ్యర్థి శ్మారెడ్డి లతారెడ్డిని పోలింగ్ ఈ నెల 12వ తేదీన సైకిల్ గుర్తుపై ఓటు వేసి మరియు వేయించి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.టెక్ రవి తమ్ముడు భరత్ రెడ్డి, షేక్ మహబూబ్ బాషా స్టేట్ హాజ్ కమిటీ డైరెక్టర్, చిన్న వెంకట రెడ్డి, అంజి రెడ్డి, సోమేజ్ రెడ్డి, బింగి రెడ్డి,గంగరాజు, రాజ,చిన్నలక్ష్మణ, సుబ్బారాయుడు, వెంకటనారాయణ రెడ్డి మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేను ట్రాఫిక్ మిత్ర " కార్యక్రమం ప్రారంభం

## ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు వినూత్న కార్యక్రమం
## ప్రతి పౌరుడు పోలీసే సహకరించాలి: జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్





కర్నూలు, ఆగస్టు 7(శ్రీచక్ర): కర్నూల్ ట్రాఫిక్ విభాగం పోలీసుల ఆధ్వర్యంలో గురువారం కర్నూలు నగరంలోని కొండారెడ్డి బురుజు దగ్గర " నేను ట్రాఫిక్ మిత్ర " కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హాజరై " నేను ట్రాఫిక్ మిత్ర కార్యక్రమాన్ని" ప్రారంభించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడారు. కర్నూలు జిల్లా ట్రాఫిక్ పోలీసు విభాగం వారు " నేను ట్రాఫిక్ మిత్ర కార్యక్రమం " ను ఏర్పాటు చేశారన్నారు. జిల్లా ప్రజలను, ఆటో డ్రైవర్లను, పౌరులను పోలీసు సేవలలో భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రజలు, యువత కూడా సహకారం అందించాలన్నారు. అనంతరం "నేను ట్రాఫిక్ మిత్ర " పోస్టర్ (గోడ పత్రిక) ను, డ్రోన్ కెమెరాను, సిసి కెమెరాలను, జిల్లా ఎస్పీ ఆవిష్కరణ చేశారు. దాతలకు జిల్లా ఎస్పీ జ్ఞాపికలు అందజేశారు. ట్రిపుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్ , రాంగ్ పార్కింగ్, మొబైల్ మాట్లాడుతూ వాహనం నడుపుట, డ్రంకెన్ డ్రైవ్, ఓవర్ స్పీడ్ డ్రైవింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ వివిధ రకాల ట్రాఫిక్ ఉల్లంఘనలపై ఏక్కడైనా కళ్ళముందు వాహనదారులు ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడినట్లయితే ఫోటో లు గాని, విడియోలు గాని తీసి ప్రజలు, యువత, ఆటో డ్రైవర్లు ఎవరైనా గాని కర్నూలు పోలీసు వాట్సాప్ గవర్నెన్స్ సెల్ 7777877722 నెంబర్ కు ఫోటోలు లేదా వీడియో లు తీసి చేరవేయాలన్నారు. ట్రాఫిక్ ఉల్లంఘన కు పాల్పడినట్లు పంపించిన ఫోటోలు, విడియోల ను కర్నూలు ట్రాఫిక్ పోలీసు విభాగం వారు , నిర్ధారణ చేసి కౌన్సిలింగ్ చేస్తారన్నారు. జరిమానాలు విధిస్తారన్నారు. ట్రాఫిక్ నియంత్రణ మనందరి భాధ్యత అన్నారు. వివరాలు అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ప్రతి ఒక్క పౌరుడు పోలీసే అన్నారు. రాబోయే రోజుల్లో కర్నూలు పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కు, కర్నూలు ప్రజల భాగస్వామ్యంతోనే ట్రాఫిక్ నియంత్రణ సాధ్యమవుతుందన్నారు. త్వరలో రవాణా శాఖ, ఎపియస్ ఆర్టీసి , మున్సిపల్ కార్పోరేషన్ వంటి స్టేట్ హోల్డర్స్ అందరితో సమావేశం నిర్వహిస్తామన్నారు. కొన్ని బస్సులు, భారీ వాహనాలు కర్నూలు టౌన్ లోకి రాకుండా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ట్రాఫిక్ పోలీసుస్టేషన్ కి ఒక డ్రోన్ కెమెరాను కూడా మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎక్కడైనా ట్రాఫిక్ అంతరాయం కలిగినట్లయితే ఆ డ్రోన్ కెమెరాతో గుర్తించి ట్రాఫిక్ ని , క్రౌడ్ కంట్రోల్ ను క్లియర్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో స్కూల్ బస్సులు, ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఒక ఆటో రోడ్డు ప్రమాదానికి గురైతే ఆ కుటుంబం మొత్తం ఇబ్బందులకు గురవుతుందన్నారు. డ్రైవింగ్ లైసెన్సులతో పాటు ఆటో నడిపే వారు ఖచ్చితంగా ఖాకీ యునిఫాం ధరించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఎక్కడైనా అనుమానస్పద వ్యక్తులు కనపడితే నేర నివారణకు ముందస్తు సమాచారాన్ని పోలీసులకు అందించాలన్నారు. ఆ విధంగా సమాచారం అందిస్తే 50 నుండి 60 శాతం క్రైమ్ రేట్ తగ్గుతుందన్నారు. కర్నూలు టౌన్ లో ఉన్న 25 వేల మంది ఆటో డ్రైవర్లు పోలీసులకు సహకరించాలన్నారు. నేను ట్రాఫిక్ మిత్ర" పోలీసు వాట్సాప్ గవర్నెన్స్ సెల్ 7777877722 నెంబర్ గురించి ప్రజలకు , ప్రయాణికులకు తెలియజేయాలన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు , సమస్యలు ఉంటే ట్రాఫిక్ పోలీసుల దృష్టికి గాని, జిల్లా ఎస్పీ గారికి గాని తెలియజేయాలన్నారు. కర్నూలు డిప్యూటి ట్రాన్స్ పోర్టు కమిషనర్ శాంతకుమారి మాట్లాడుతూ ప్రజలకు, ట్రాఫిక్ కు అంతరాయం కలిగించకుండా ఆటోలను ఆటోడ్రైవర్లు రోడ్డు మధ్యలో ప్రయాణికులను ఎక్కించుకోవడానికి ఆపకుండా ఒక ప్రక్కకు వెళ్ళి ఆపాలన్నారు. ఎక్కడపడితే అక్కడే రోడ్డు మధ్యలో ఆపడం వలన ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతాయన్నారు. ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ ఇనురెన్స్ (భీమా) కలిగి ఉండాలన్నారు. సుప్రీం కోర్టు గైడ్ లైన్స్ ప్రకారం ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ , ప్రతి వాహనానికి పోల్యూషన్ సర్టిఫికేట్ వ్యాలిడి ఉంటనే ఇన్సూరెన్సు క్లయిమ్ వర్తిస్తుందన్నారు. డ్రైవింగ్ లైసెన్సులు కలిగి ఉండాలన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ ఆటో డ్రైవర్లకు ఖాకీ యూనిఫాం లను అందజేశారు .ఈ కార్యక్రమంలో కర్నూలు డిప్యూటి ట్రాన్స్ పోర్టు కమిషనర్ శాంతకుమారి, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ , కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్, అబ్దుల్ గౌస్, నాగరాజా రావు, శేషయ్య, ఆర్ టి ఓ లు భరత్ చవాన్, ఎమ్ వి ఐ సుధాకర్ రెడ్డి, ట్రాఫిక్ పోలీసులు, స్కూల్ బస్సులు ఆటోల డ్రైవర్లు పాల్గొన్నారు.

# మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వార్షికోత్సవం





వెల్దుర్తి ఆగస్టు 7 (శ్రీ చక్ర): వెల్దుర్తి మండల కేంద్రమైన తల్లి వార్షికోత్సవం చివరి రోజు ఘనంగా జరిపారు వెల్దుర్తి ప్రాజెక్ట్ సిడిపిఓ లుక్ సార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిపారు ఈకార్యక్రమం మహిళ శిశు సంక్షేమ శాఖ పీడి విజయ మేడంగారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు వెల్దుర్తి మండల టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ ఎల్ ఈ జ్ఞానేశ్వర్ గౌడ్.టీ బలరాం గౌడ్.వెంకటేశ్వర రెడ్డి అతిథులుగా పాల్గొన్నారు మహిళ శిశు సంక్షేమ శాఖ పిడి మేడం మాట్లాడుతూ.మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవలు గురించి వివరిస్తూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరిస్తూ శాఖలో వివిధ పథకాల్లో మిషన్ వాశ్యాలి మిషన్ శక్తి ఎలా నమోదు చేయాలో మహిళకి వివరిస్తూ గ్రామంలో అంగన్వాడి తల్లులకు వివరించడం జరిగింది టిడిపి నాయకులు మాజీ ఎంపీపీ ఎల్ ఈ జ్ఞానేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాలతో పాటు అన్ని సేవలు వినయించుకోవాలని గర్భవతులకు బాలింతలకు తెలియజేసినాడు కార్యక్రమం గురించి ప్రభుత్వం మంచి సదృశ్యం ప్రవేశపెట్టింది కాబట్టి ప్రతి తల్లులు గర్భవతులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలియజేశారుటిడిపి నాయకుడు టీ బలరాం గౌడ్ తల్లిలతో సీమంతాలు బిడ్డలకు అన్నప్రాసాలు కార్యక్రమం చేసినాడు క్రిష్ణగిరి వెల్దుర్తి మండలాల గర్భవతులకు చంటి బిడ్డ తల్లులకు శ్రీమంతాలు అన్నప్రాసాలు జరిపారు సిడిపిఓ లుక్ సార్ తల్లులకు గర్భవతులకు వారి అభిప్రాయాలు స్వీకరిస్తూ మాట్లాడించి జరిగింది తదుపరి( వెల్ బేబీ ) మంచి ఆరోగ్యవంతమైన బిడ్డలకు పూర్తిస్థాయిలో వెయ్యిరోజులు సంరక్షణ ప్రాధాన్యత కొనసాగించి తల్లులకు బెస్ట్ మదర్ గుర్తించి బహుమతులు ఇవ్వడం జరిగింది× ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వెల్దుర్తి ప్రాజెక్టు సూపర్వైజర్స్ పద్మావతి సునీత శ్రీదేవి సుగుణమ్మ. బ్లాక్ కోఆర్డినేటర్ సుజాత మేడం. వెల్దుర్తి మండలం క్రిష్ణగిరి మండలం అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ ఎం ఎస్ కె ఏఎన్ఎం ఆశా వర్కర్స్ గర్భవతులు బాలింతలు మరియు మిగతా సిబ్బంది అందరూ పాల్గొన్నారు

# విద్యుత్ చార్జీల నిలువు దోపిడి ఆపాలి,ప్రమాదకర స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి- సీఐటీయూ డిమాండ్




శ్రీశైలం ఆగస్టు 7 (స్వాతి కిరణం)శ్రీశైలం మండలం సున్నిపెంట గ్రామంలో గత వైసిపి ప్రభుత్వం తొమ్మిది సార్లు కరెంటు చార్జీలు పెంచి 32 వేల కోట్ల భారం ప్రజల పైన వేసింది.ఇక బాదుడు ఉండదని టిడిపి బిజెపి జనసేన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. విద్యుత్తు ఛార్జీలు పెంచబోమని తగ్గిస్తామని ఎన్నికల ప్రణాళికలు హామీ ఇచ్చి ప్రతిపక్షంలో ఉండగా స్మార్ట్ మీటర్లు పగలగొట్టండని లోకేష్ నేతలు పిలుపు ఇచ్చారు నేడు కూటమి ప్రభుత్వం మాట తప్పిందని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.యేసురత్నం మండల కార్యదర్శి చిన్న మారెన్న అధ్యక్షులు నాగరాజు నాయకులు ఎం.మల్లికార్జున తెలిపారు.రెండు కోట్ల మంది విద్యుత్ వినియోదారుల నుంచి స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజల నుంచి దోచుకోవడానికి ప్రభుత్వాలు పూనుకుంటున్నాయి. అదాని కంపెనీ రాష్ట్రంలోని రెండు కోట్ల మంది వినియోదారులకు పాత మీటర్లు తొలగించి కొత్త స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నది ఇది మీటర్ మార్పు కాదు విధానం మార్పు విద్యుత్ పంపిణీ ప్రైవేటీకరణకు కార్పొరేట్లకు కట్టపట్టడానికి చేస్తున్న కుట్రలో ఇది ఒక భాగము. సెల్ఫోన్ తరహాలో ఇక ముందుగానే డబ్బులు చెల్లించి కరెంటు కూడా రీఛార్జి చేయించుకోవాలి ఈ పద్ధతి వలన బడా కంపెనీలు దేశంలో 23 లక్షల కోట్ల అడ్వాన్స్ రూపంలో జనం నుండి గుంజుతారు. ఈ మీటర్ ఖర్చు సింగిల్ ఫేస్ కు 9000 రూపాయలు త్రీఫేస్కు 17వేల రూపాయలు 93 నెలలలో వాయిదాల పద్ధతిలో జనం నుంచి వసూలు చేస్తారు. తర్వాత మళ్లీ మీటర్ మార్చుకోవాల్సిందే డబ్బులు మళ్ళీ కట్టాల్సిందే. గంట గంటకి రీడింగ్ తీస్తారు. పగలు కంటే రాత్రి వాడే కరెంటుకు అధిక బిల్లులు వేస్తారు. వేసవి కాలంలో ఎక్కువ రేటు వసూలు చేస్తారు. ఈ మీటర్ల వల్ల ప్రజలకు ప్రమాదం ఉంది అందుకే ప్రజలు అదాని స్మార్ట్ మీటర్లను బిగించుకోవద్దని వారు తెలిపారు. అదా నీ స్మార్ట్ మీటర్లు ఆపాలి. పెట్టిన మీటర్లు తొలగించాలి. ట్రూ ఆఫ్ ఇంధన సర్దుబాటు చార్జీల విధానాన్ని పూర్తిగా తొలగించాలి అదనపు భారాలు తగ్గించాలి ఇప్పటివరకు వసూలు చేసిన సర్దుబాటు చార్జీలను ప్రజలకు తిరిగి ఇవ్వాలి పార్టీలకతీతంగా ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమించి ఆదాని స్మార్ట్ మీటర్లు వ్యతిరేకించాలని వారి కోరారు. గ్రామ గ్రామాన ప్రజలందరూ కలిసి ఆదా నీ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని అనుమతి లేకుండా మీటర్లు పెడితే పోలీసు కేసులు పెట్టండి అని వారన్నారు. గతంలో పోరాటం చేసిన ఫలితంగా చెత్త పన్నుపై పోరాటంతో రద్దయింది వ్యవసాయ పంపు చెట్లకు మీటర్లు ఆగాయి. అందరూ కలిసి స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా పోరాడుదాం. విద్యుత్తు అదనపు భారాలను తగ్గించుకుందాం అని వారు తెలిపారు.

# శ్రీ మఠంలో రాంపురం రెడ్డి సోదరులు





మంత్రాలయం ఆగస్టు 7, (శ్రీచక్ర) : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థం మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ,టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి లు వేర్వేరు సమయాల్లో మంత్రాలయం వచ్చారు.వీరికి శ్రీ మఠం అసిస్టెంట్ మేనేజర్ ఐపీ. నరసింహ మూర్తి స్వామి , వ్యాసరాజ్ స్వామి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.వీరు ముందుగా గ్రామదేవత మంచాలమ్మ, దర్శించుకొని , ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. పీఠాధిపతులు సుబుదేంద్రతీర్థులు ఫల మంత్రాక్షితలు ఇచ్చి ఆశీర్వదించారు. అనంతరం రాఘవేంద్ర స్వామి మఠం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పుష్కరిణి ని పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామి వారి తో కలిసి ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి పరిశీలించి తెపోత్సవంలో పర్యటించారు. వారి వెంట సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య , వైస్ ఎంపిపి బోయ రాఘవేంద్ర , శివ ,రామాంజి , తదితరులు ఉన్నారు

# శ్రావణ మాసం సందర్భంగా ముత్తైదువులకు పసుపు కుంకుమలు వితరణ

కర్నూలు, ఆగస్టు 7 (శ్రీచక్ర): శ్రావణమాసం రెండవ గురువారాన్ని పురస్కరించుకుని దక్షిణ శిరిడిగా పేరుగాంచిన షిరిడి సాయిబాబా మందిరం కర్నూలు నందు గురువారం ఉదయం నుంచి వేలాదిక మహిళలందరు వచ్చి బాబా మందిరం నందు ఏర్పాటు చేసిన పసుపు, కుంకుమ, గాజులు, కాళ్లకు పారాణి, ఫల తాంబూలాలు స్వీకరించారు. అలాగే బాబా గారి తరపున సేవా దృక్పథంతో బాలాజీ సేవా ట్రస్ట్ వారు వచ్చి సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఆలయ పాలక మండలి కమిటీ సభ్యులు మురళి మనోహర్ రామ్మోహన్,దక్షిణ సాయిబాబా దేవస్థానం ప్రధాన కార్యదర్శి ఎస్ జీ మహాబలేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపి నిధులతో అభివృద్ధి పనులు శంకుస్థాపన



రామచంద్రపురం, ఆగస్టు 7 (శ్రీచక్ర)రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో గౌరవ రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ ఎంపీ నిధులనుండి మంజూరైన పదిహేను లక్షల విలువగల డ్రైనేజీ పనులకు గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు శంకుస్థాపన చేసారు.నిర్వీర్యమైన డ్రైనేజీలను బోస్ దృష్టిలో పెట్టగా వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయడం పట్ల గ్రామస్థులు బోస్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పితాని సత్యనారాయణ, నీల కాళీ భగవాన్, చెల్లుబోయిన కృష్ణ, అనుసూరి సత్తిబాబు, శ్రీను మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయిలో పోటీలలో క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలి.-ఇన్చార్జి కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి.



భీమవరం ఆగస్టు 7 శ్రీ చక్ర.జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రస్థాయి ఎంపికకు ఆగస్టు 8 నుండి మూడు రోజులు పాటు తణుకులో నిర్వహించనున్న జిల్లాస్థాయిలో పోటీలలో క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని ఇన్చార్జి కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు.జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలోఆగష్టు 29న హాకి లెజెండ్ మేజర్ ధ్యాంచంద్ పుట్టినరోజును పురస్కరించుకొని రాష్ట్రము మొత్తము 10 క్రీడాంశములలో పోటీలను నిర్వహించడం జరుగుతుందని, జిల్లాస్థాయిలో ఎంపికైన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. వీటిలో అథ్లటిక్స్, ఆర్చరీ, బాడ్మింటన్, బాస్కెట్ బాల్, బాక్సింగ్, హాకి, కబడ్డి, ఖో-ఖో, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్ ఉంటాయన్నారు. ఆగస్టు 8వ తేదీనతణుకు ఎస్.సి.ఐ.ఎం గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లో అథ్లెటిక్స్, హాకీ, వెయిట్ లిఫ్టింగ్, వాలీబాల్ పోటీలు, ఆగస్టు 9వ తేదీన జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్లో ఆర్చెరి, బాక్సింగ్, బాస్కెట్ బాల్, కబాడీ, కోకో పోటీలు, 10వ తేదీన ఎస్ కే ఎస్ డి మహిళా కళాశాలలో బ్యాడ్మింటన్, బాస్కెట్ బాల్, కబాడీ, కోకో, వాలీబాల్ పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్పాట్ రిజిస్ట్రేషన్ తో హోటల్ పోటీలలో పాల్గొనవచ్చు అని, ఏదైనా అవసరమైన సమాచారానికి సెల్ నెం.: 85000 64372 నందు సంప్రదించాలన్నారు. .....

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన డిఎస్పి భార్గవి,



ఎమ్మిగనూరు, ఆగస్టు, 7 (శ్రీ చక్ర ): ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వర్ రెడ్డి ని నూతన డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఎంఎన్.భార్గవి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ భార్గవి కి ఎమ్మెల్యే బివి శుభాకాంక్షలు తెలిపారు. డీఎస్పీ భార్గవిని మరింత ఉన్నతమైన పోస్టులో రాణించాలని ఆకాంక్షించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో నిందితులకు శిక్ష : ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దిన్



కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ ఉత్తర్వులు మేరకు కర్నూల్ ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దిన్ ఆధ్వర్యంలో కర్నూల్ ట్రాఫిక్ సిబ్బంది ప్రతి ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా డ్రంకెన్ డ్రైవ్లొ పట్టుబదినవారిపైకేసులు నమోదు చేసిన 4 (నలుగురిని) గురువారం కర్నూలు జెఎఫ్సీఎం కోర్టు వారుకోర్టులో హాజరు పరచడమైనది.కర్నూలు జేఎఫ్సీఎం కోర్టు 4 మందికి ఒక్కొక్కరికి రూ. 10వేల రూపాయలు (నలబై వేలు రూపాయలు) జరిమానా విధించడమైనదని కర్నూలు ట్రాఫిక్ సిఐ ఎస్ మన్సూరుద్దీన్ తెలిపారు.

## జిల్లాలో ప్రాచుర్యం పొందిన చేనేత వస్త్రాలకు విస్తృత ప్రచారం కల్పించి, మార్కెటింగ్ ను పెంపొందించాలి ఇంచార్జి కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి



దేవారం ఆగస్టు 7 శ్రీచక్ర.గురువారం "11వ జాతీయ చేనేత దినోత్సవం - 2025" పురస్కరించుకొని జిల్లా చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో ప్రకాశం చౌక్ నుండి భీమవరం మున్సిపల్ కార్యాలయం వరకు ఏర్పాటుచేసిన చేనేత వాక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తొలుత భీమవరం శాసనసభ్యులు మరియు పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. అనంతరం మునిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన చేనేత వస్త్ర ప్రదర్శన మరియు అమ్మకం ప్రారంభం, నేత కార్మికులకు సత్కారం కార్యక్రమాల్లో ఇంచార్జి జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ పీతల సుజాత సంయుక్తంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఇన్చార్జి కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచం అన్ని రంగాల్లో వేగంగా మారుతున్న నేపథ్యంలో చేనేత రంగం కూడా సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. తమ ఉత్పత్తులను అమ్ముకోవడానికి అనేక కష్టాలు పడే వారని, నేడు ఆన్‌లైన్ మార్కెట్లు, డిజిటల్ పోర్టల్స్, ప్రభుత్వ వేదికలు వంటి అవకాశాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ మార్పులను అంగీకరించి, తరం నుండి తరం వరకు నైపుణ్యాన్ని కొనసాగించడమే కాకుండా, ఆదాయాన్ని పెంపొందించే దిశగా చేనేత కుటుంబాలు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన "వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్" పథకం కింద పశ్చిమగోదావరి జిల్లా తరఫున నరసాపురం లేసుకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం గర్వకారణమని తెలిపారు. జిల్లాలోని చేనేత కుటుంబాలకు అవసరమైన మద్దతును అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందన్నారు. ఉత్పత్తుల నాణ్యత, మార్కెటింగ్ సామర్థ్యం, ఆధునికీకరణ, శిక్షణ వంటి అంశాల్లో అవసరమైన సహాయాన్ని అందించేందుకు సంబంధిత శాఖలను సమన్వయం చేస్తామని తెలిపారు. మన ఆంధ్రప్రదేశ్ లో చాలా ఉత్పత్తులకు జియోగ్రఫీకల్ గుర్తింపు (జి.ఐ) వచ్చాయన్నారు. కేంద్ర ప్రభుత్వం భారత దేశంలో ఏదో ఒక గ్రామంలో, ఎక్కడో ఒక చోట ఒక నైపుణ్యము ఉంటుందని, దాన్ని గుర్తించి ఆ ప్రాంతంలో తయారు చేయబడుతున్న ఆ ఉత్పత్తిని కాపాడడం కోసం జిఐ ట్యాగ్ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే జిల్లాలో ప్రాచుర్యం పొందిన చేనేత ఉత్పత్తులకు జిఐ ట్యాగ్ కు దరఖాస్తు చేయాలని, జిఐ ట్యాగ్ వస్తే మార్కెటింగ్ అవకాశాలు మెరుగవుతాయన్నారు. మన జిల్లాలో నర్సాపురం లేస్ కు జిఐ ట్యాగ్ పొందడం జరిగిందన్నారు. కష్టానికి మెళుకువలు, నైపుణ్యం జోడిస్తే చేనేతకు మంచి వైభవం వస్తుందన్నారు. అప్పుడు మార్కెటింగ్, బ్రాండింగ్ ఏర్పడతాయన్నారు. చేనేత ఉత్పత్తుల ప్రచారానికి సోషల్ మీడియాను వినియోగించుకోవాలని అన్నారు. అలాగే ఓఎన్డిసి ప్రాచుర్యం పొందుతుందని, ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై దృష్టి సారించాయన్నారు. అన్ని వర్గాలు ఆదరించే వస్త్రాలు తయారు చేయడం ద్వారా ఒక ట్రెండ్ సెట్ చేస్తే ఆటోమేటిక్ గా దానికి మార్కెటింగ్ వస్తుందన్నారు. రాష్ట్ర మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ పీతల సుజాత మాట్లాడుతూ చేనేత కేవలం జీవనోపాధి మాత్రమే కాకుండా మన సంస్కృతికి, మన ప్రత్యేకతకు నిదర్శనమన్నారు. ఇటువంటి గొప్ప రంగాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని ప్రభుత్వం సంకల్పించిందని చెప్పారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా చేనేత రంగాన్ని కేంద్ర స్థాయిలో గుర్తించి, 2015, ఆగష్టు 7వ తేదీన చేనేత రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం జాతీయ చేనేత దినోత్సవంగా పాటించాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో, ఈ రోజు 11వ జాతీయ చేనేత దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించుకుంటున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమాభివృద్ధి పథకాలను ప్రజలకు అందిస్తోందన్నారు. పెన్షన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్న క్యాంటీన్లు వంటి పథకాలు ప్రజలకు నేరుగా లాభం చేకూర్చుతున్నాయని వివరించారు. చేనేత మగ్గాల కోసం 200 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా అందించేందుకు నిన్ననే (బుధవారం) కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. అలాగే జీఎస్టీ భారం నుంచి చేనేతలను విముక్తం చేయాలని నిర్ణయించి, 5% జీఎస్టీని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. చేనేత వస్త్రం తయారు చేయడం అంటే అంత సులువైనది కాదని, మీరు మగ్గాలతో ఎంత ఇబ్బంది పడతారో నాకు తెలుసు అన్నారు. ఇంటిల్లపాది ఎంతో కష్టపడితే తప్ప ఒక చీర బయటకు రాదన్నారు. మీకు ఏదైతే హామీ ఇచ్చామో నేడు కూటమి ప్రభుత్వం అవన్నీ కూడా ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు వెళుతున్నామన్నారు.ఈ సందర్భంగా ఉత్తమ చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు.తొలుత చేనేత వస్త్రాల తయారీ వివరాలను అడిగి తెలుసుకుని ఇన్చార్జి కలెక్టర్ ఒక చేనేత షర్టును డబ్బులు చెల్లించి కొనుక్కోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి కె.అప్పారావు, భీమవరం మున్సిపల్ కమిషనర్ కే.రామచంద్రారెడ్డి, నేత కార్మికులు, వివిధ శాఖల జిల్లా అధికారులు స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కుర్ని కళ్యాణ మండపంలో ఘనంగా జాతీయ చేనేతల దినోత్సవ కార్యక్రమం, ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాష, ఎమ్మెల్యే జయ నాగేశ్వర్రెడ్డి,









ఎమ్మిగనూరు,ఆగస్టు, 7( శ్రీ చక్ర): ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని చేనేతల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, చేనేతల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు.గురువారం ఉదయం ఎమ్మిగనూరు పట్టణంలోని కుర్ని కళ్యాణ మండపంలో జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి చేనేత జాతీయ సంపదగా కొనసాగుతోందని, చేనేత అద్భుతమైన కళ అని, చేనేత కళాకారులు అందమైన డిజైన్లతో, రంగు,రంగుల వస్త్రాలను సృష్టించి తరతరాలుగా అందిస్తున్నారని ప్రశంసించారు.దీని వెనుక కష్టం ఎంతో ఉందని, అయినా కూడా ఈ వృత్తిలో కొనసాగడం అభినందనీయమని కలెక్టర్ తెలిపారు. టెక్స్టైల్స్ పార్క్ కొరకు గుర్తించిన 77 ఎకరాల్లో ప్రత్యేకంగా చేనేత సంక్షేమం కోసం 22 ఎకరాలను కేటాయించి,డిపిఆర్ సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు.ఇందులో రూ.6 కోట్లతో ఏపీఐఐసి ఆధ్వర్యంలో రోడ్లు, ఇతర మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు.టిడ్కో గృహాల వద్ద ఒక ఎకరాలో వీవర్ శాలను ఏర్పాటుచేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలిపారు.చేనేత కార్మికులు స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడితేనే చాలా సౌకర్యాలు, లబ్ధి చేకూరనున్నందున సంఘాలుగా ఏర్పడాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో ఉన్న 2 వేల 457 మంది చేనేత కుటుంబాలకు ఉచితంగా నెలకు 200 యూనిట్లు వరకు విద్యుత్తును అందించే విధంగా మరమగ్గాలు ఉన్న కుటుంబాలకు నెలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ను అందించడం జరుగుతోందన్నారు. జిల్లాలో ఉన్న 3611 చేనేత కార్మికులకు ప్రతి నెల 4 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని,ఇందుకోసం ప్రతి నెల రూ. 1.44 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు.సీడిపి పథకం కింద 484 మందికి రూ.78.24 లక్షల విలువగల మగ్గం పరికరాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ముద్ర పథకం కింద 166 మందికి ఒక్కొక్కరికి 50 వేల రూపాయలు చొప్పున రూ.83 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు.చేనేత వస్త్రాల పై విధిస్తున్న 5 శాతం జిఎస్టీ కూడా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు.త్రిఫ్ట్ ఫండ్ పథకం కింద 161 మందికి 2025 సంవత్సరమునకు రూ.18.08 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. నూలు కొనుగోలు పై 15 శాతం రాయితీ కూడా ఇవ్వడం జరుగుతోందని కలెక్టర్ వివరించారు. ఎంఎల్ఏ జయ నాగేశ్వర రెడ్డి మాట్లాడుతూ చేనేతలకు పూర్వవైభవం తెచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గాన్ని దేశ చరిత్రలో చేనేత పురిగా నిలిపిన మహానుభావుడు పద్మశ్రీ మాచాని సోమప్ప అన్నారు. ఈ ప్రాంతంలో ఉన్నటువంటి చేనేత మగ్గాలు, చేనేత వర్గానికి, చేనేత కళాకారులకు ఒక సొసైటీని ఏర్పాటుచేసి,సొసైటీ ద్వారా అనేక కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు.పోగు పోగుని దగ్గరకు చేసి ఒక అగ్గిపెట్టెలో చీరని ఇమిడ్చే విధంగా నేసే సామర్థ్యం ఉన్న మీరు చేనేత కార్మికులు కాదు చేనేత కళాకారులని ఎన్నోసార్లు చెప్పడం జరిగిందన్నారు.చీర ఎమ్మిగనూరు లో నేసి గద్వాల పేర్లేసుకోవడం జరుగుతోందన్నారు.ఈ పరిస్థితిని మార్చి పూర్వ వైభవం తీసుకొని వచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం 77 ఎకరాలు టెక్స్టైల్ పార్కు కొరకు కేటాయిస్తే, అందులో 22 ఎకరాలు కేవలం చేనేత మగ్గాలకోసంకేటాయించడంజరిగిందన్నారు.ఎమ్మిగనూరులో మగ్గం వేసే 1800 మంది చేనేత కళాకారులు కుటుంబాలకు కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ 1800 మంది కూడా రానున్న రోజుల్లో అతి త్వరలోనే గతంలో లాగానే సొసైటీలు నిర్మించుకోబోతున్నామన్నారు రాబోయే రోజుల్లో మన సొసైటీల ద్వారా టెక్స్టైల్ పార్కు లో 22 ఎకరాలలో 100 కోట్ల రూపాయలతో పైలట్ ప్రాజెక్టు మొదలు పెట్టబోతున్నామన్నారు.తద్వారా కొత్త మగ్గాలు, ఫ్రేమ్ మగ్గాలు, లేటెస్ట్ మగ్గాలు తెప్పిస్తామన్నారు. కొత్త ఎక్విప్మెంట్తో, కొత్త రకంగా, కొత్త డిజైన్లతో ఎమ్మిగనూరు బ్రాండ్ తో మార్కెటింగ్ చేయనున్నామని తెలిపారు. చేనేతలకు బ్రహ్మాండంగా పని కల్పించడమే కాకుండా ఆర్థికంగా కూడా బలోపేతం చేసే విధంగా ఈ టెక్స్టైల్ పార్క్ ఉండబోతుందన్నారు.శివన్న నగర్ లో కట్టిన టిడ్కో ఇళ్లను చేనేత కళాకారులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.టిడ్కో ప్రాంగణంలో ఒక్క ఎకరాలో వీవర్ శాల ను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. అదే విధంగా కొత్తగా మార్కెటింగ్ కూడా లింకప్ చేసే కార్యక్రమాన్ని కూడా చేయబోతున్నామని ఎమ్మెల్యే తెలిపారు.మగ్గాలపై విద్యుత్ సబ్సిడీ, జీఎస్టీ మాఫీ వంటి సహాయాలతో చేనేత వర్గానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయి మద్దతు ఇస్తుందని తెలిపారు. ఇటీవల ఆత్మహత్య చేసుకున్న రెండు చేనేత కుటుంబాలకు తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి ?1.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని, అంతలోపు ఈ సమస్యను కలెక్టర్ గారి దృష్టికి తీసుకొని వెళ్లగా ఒక్కొక్కరికి 50 వేల రూపాయల చెక్కులను కలెక్టర్ రంజిత్ భాష అందజేశారని గుర్తు చేశారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒక్కొక్క కుటుంబానికి ?1.5 లక్షల ఆర్థిక సహాయం అందించనుందన్నారు.ఎమ్మిగనూరులో తాగునీటి సమస్యల పరిష్కారానికి గాజులదిన్నె ప్రాజెక్టు నుండి 24 గంటలు నీరు అందించనున్న టెండర్లు ఆమోదం పూర్తయ్యాయన్నారు.జిల్లాలో ముద్ర రుణాలు కింద చేనేత కార్మికులకు మంజూరు అయిన రూ. 83 లక్షల 50 వేలకు సంబంధించిన మెగా చెక్కును కలెక్టర్, ఎంఎల్ఏ అందచేశారు.అనంతరం 20 మంది సీనియర్ చేనేత కళాకారులకు కలెక్టర్, ఎంఎల్ఏ సన్మానం చేశారు. ముందుగా అక్కడే ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాలపై ఆర్గానిక్ ప్రింట్ కు సంబంధించిన స్టాల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి, ఎల్ డి ఎం రామచంద్ర రావు, నాబార్డు డీడీఎం సుబ్బారెడ్డి, చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు నాగరాజ రావు, ఎమ్మిగనూరు చేనేత సొసైటీ ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

# జూదర్లపై చట్టప్రకారం చర్యలు తప్పవు...

## - సిఐలు రజినికుమార్, శ్రీనివాస్






– భీమవరం ఆగస్టు 7 శ్రీ చక్ర. పశ్చిమగోదావరి జిల్లాలో ప్రధాన పట్టణాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో పేకాట శిబిరాలు నిర్వహిస్తున్నారని ప్రచురితమైన వార్తా కథనంపై పాలకొల్లు పట్టణ సీఐ కోలా రజనీకుమార్, రూరల్ సిఐ గుత్తుల శ్రీనివాస్ ఘాటుగా స్పందించారు. దీనికి సంబంధించి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. తమ పరిధిలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలను ప్రోత్సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రధానంగా పేకాట, కోడి పందేలు, గుండాట, క్రికెట్ బెట్టింగ్ వంటి జూదాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాలకొల్లు నియోజకవర్గ పరిధిలో పాలకొల్లు పట్టణంతో పాటు పాలకొల్లు, ఎలమంచిలి, పోడూరు మండలాలు ఉన్నాయని, తమ ప్రాంతాల్లో జూదాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం తీసుకుంటామని సిఐలు రజిని కుమార్, శ్రీనివాస్ మీడియాకు వెల్లడించారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, డి.ఎస్.పి డాక్టర్ శ్రీవేద ఉత్తర్వుల మేరకు గురువారం పట్టణ పరిధిలోని లాడ్జిలు, కళ్యాణ మండపా లు, టిడ్కో గృహాల పరిసర ప్రాంతాలు, రూరల్ ప్రాంతాల్లోని రిసార్ట్స్ తదితర ప్రాంతాల్లో గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు సీఐలు రజిని కుమార్, శ్రీనివాస్ మీడియాకు వెల్లడించారు. జూదాలు, మాదకద్రవ్య కార్యకలాపాలకు పాల్పడే వారిని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని గుర్తించినట్లయితే పట్టణ సీఐ 9440796668, రూరల్ సీఐ 9440796667 మొబైల్ నంబర్లను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

# పాములపర్రు గ్రామంలో పుంత రోడ్డు నిర్మాణానికి సంబంధించి ఏర్పడిన వివాదాన్ని గ్రామ పెద్దలతో చర్చించి పరిష్కరించడం జరిగింది...

**ఇతర ప్రాంతాల నుండి ఎవరైనా ఇక్కడకు వచ్చి శాంతిభద్రతలకు భంగం కలిగించే ప్రయత్నం చేస్తే, చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు......**
**ఆకివీడు సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. జగదీశ్వర రావు**



భీమవరం/ ఉండి ఆగస్టు( 7 శ్రీచక్ర)ఉండి మండలం, పాములపర్రు గ్రామంలో పుంత రోడ్డు నిర్మాణానికి సంబంధించి ఏర్పడిన వివాదాన్ని గ్రామ పెద్దలతో చర్చించి పరిష్కరించడం జరిగిందని ఆకివీడు సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. జగదీశ్వర రావు గురువారం తెలిపారు. ఈ వివాదంపై స్థానిక అధికారులు మరియు గ్రామ పెద్దలు చర్చించి ఒక పరిష్కారానికి వచ్చారన్నారు.రీ-సర్వేకు ముందు ఆర్.ఎస్.నెం. 201-1 మరియు 200-3లలో 0.82 సెంట్లుగా ఉన్న భూమి, రీ-సర్వే తర్వాత ఎల్.పి.యం. నెం. 344 మరియు 345లలో 0.87 సెంట్లుగా నమోదైంది. ఈ భూమిలో 0.45 సెంట్లను దళితుల స్మశానవాటిక కోసం కేటాయిస్తూ 2023లో అప్పటి తహశీల్దార్, ఉండి పాములపర్రు పంచాయతీకి స్వాదీన ధృవీకరణ పత్రం అందించారు. మిగిలిన 0.42 సెంట్లలో రోడ్డు మార్గాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించారు.అయితే, ఇటీవల రోడ్డు నిర్మాణం కోసం సర్వే చేపట్టినప్పుడు, కొంతమంది గ్రామస్తులు స్మశానవాటికలో రోడ్డు నిర్మిస్తున్నారని అపోహపడి సర్వేను అడ్డుకున్నారు. ఈ విషయంపై గ్రామ పెద్దలతో చర్చించిన ఉండి తహశీల్దార్, ఆకివీడు సర్కిల్ ఇన్స్పెక్టర్ గారు ఈ విషయాన్ని వారికి స్పష్టం చేశారు. స్మశానవాటికకు కేటాయించిన 0.45 సెంట్లలో ఎటువంటి రోడ్డు నిర్మాణం చేపట్టడం లేదని, మిగిలిన 0.42 సెంట్లలో మాత్రమే రోడ్డు నిర్మిస్తున్నారని వివరించారు.పాములపర్రు, కోలమూరు గ్రామాలకు చెందిన పెద్దలను పిలిచి ఈ విషయంపై అవగాహన కల్పించారు. వారందరూ అధికారుల వివరణతో సంతృప్తి చెంది ఒక ఒప్పందానికి వచ్చారు. అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో, ఎవరికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా పుంత రోడ్డు నిర్మాణం జరుగుతుందని అధికారులు తెలియజేశారు. ప్రస్తుతం అక్కడ శాంతిభద్రతల సమస్యలు లేవని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగడం లేదని తెలిపారు.ఆకివీడు సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. జగదీశ్వర రావు మాట్లాడుతూ, "ఇతర ప్రాంతాల నుండి ఎవరైనా ఇక్కడకు వచ్చి శాంతిభద్రతలకు భంగం కలిగించే ప్రయత్నం చేస్తే, వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు.

# బంగారు కుటుంబాలను మార్గదర్శులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి దత్తత తీసుకోవాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యం

**-ఎవరినీ బలవంతం చేయవద్దు**
**వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్లకు స్పష్టం చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్.**




భీమవరం ఆగస్టు 7 శ్రీచక్ర. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి ఆయన సంబంధిత శాఖల కార్యదర్శులతో కలిసి జిల్లా కలెక్టర్లతో స్వర్ణ ఆంధ్ర పి-4 ఫౌండేషన్, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటు, ముఖ్యమైన ప్రాజెక్టులకు సంబంధించిన భూ సంబంధిత అంశాలు,జిల్లా స్థాయి లాజిస్టిక్ ప్రణాళికలు, జిల్లాల్లో పిపిపి విధానంలో ప్రాజెక్టులు తదితర అంశాలపై వీడియో సమావేశం నిర్వహించారు. భీమవరం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి ఇన్చార్జి కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ బంగారు కుటుంబాల అవసరాలకు సంబంధించిన నీడ్ అసెస్మెంట్ సర్వేను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకోవాలని లక్ష్యం కాగా ఇప్పటి వరకు 10 లక్షల 10వేల బంగారు కుటుంబాలను లక్షా 12వేల మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారని తెలిపారు.బంగారు కుటుంబాలకు సంబంధించిన అవసరాలను దత్తత తీసుకున్న మార్గదర్శులు ద్వారా కల్పించేందుకు నిర్దేశించిన నీడ్ అసస్మెంట్ సర్వే ప్రక్రియను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని సిఎస్ విజయానంద్ జిల్లా కలక్టర్లకు స్పష్టం చేశారు.స్వర్ణ ఆంధ్ర పి-4 కు సంబంధించి ఇప్పటికే సియం స్థాయిలో అందరు ప్రజాప్రతిధులు, అధికారులకు పూర్తి అవగాహన కల్పించడం జరిగిందని కావున దీనిపై ఎలాంటి సందేహాలకు అవకాశం లేదని అన్నారు.అంతేగాక పి-4పై సందేహాలను నివృత్తి చేసేందుకు ప్రత్యేకంగా హేండ్ బుక్ ను కూడా రూపొందించి అందరు జిల్లా కలక్టర్లకు షేర్ చేయడం జరిగిందని దానిలోని అన్ని అంశాలపై పూర్తి అవగాహన ఏర్పర్చుకుని ఆప్రకారం ఈకార్యక్రమాన్ని విజయవంతంగా ముందుకు తీసుకువెళ్లేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ హేండ్ బుక్ ను క్షేత్రస్థాయి అధికారులు,సిబ్బందికి కూడా షేర్ చేయాలని సిఎస్ అన్నారు. అనంతరం జిల్లాల్లో పబ్లిక్ ప్రవేట్ పార్టనర్ షిప్పు ప్రాజెక్టులకు సంబంధించి మాట్లాడుతూ ప్రాధాన్యతా క్రమంలో భూమిని గుర్తించాలని కలక్టర్లను సిఎస్ విజయానంద్ ఆదేశించారు. ఈప్రాజెక్టులు ఏర్పాటుకు సంబంధించి బడ్జెట్లో తగిన నిధులు ప్రత్యేకంగా కేటాయించడం జరిగిందని కావున దీనిపై కలక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు.పట్టణ స్థానిక సంస్థల్లో ఈప్రాజెక్టులు ఏర్పాటుకు తగిన భూమిని గుర్తించి ఆవివరాలను జూజూజూ.నితిటప్త్రతి.జీజూఇటటబ.తిని అనే వెబ్ సైట్లో అప్లోడ్ చేయాలని సూచించారు. రాష్ట్రంలో 2027-28నాటికిఅసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ఎంఎస్ఎంఇ పార్కు వంతున 175 నియోజవర్గాల్లో 175 ఎంఎస్ఎంఇ ప్రార్కులు ఏర్పాటుకు సంబంధించి భూసంబంధిత అంశాలు,జిల్లా స్థాయి లాజిస్టిక్ ప్రణాళికల గురించి రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి డా.ఎన్.యువరాజ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ జిల్లాల్లో ఎక్కడెక్కడ భూములు అందుబాటులో ఉన్నాయో వాటిని వెంటనే గుర్తించాలని కలక్టర్లకు సూచించారు.ఇప్పటికే 98 ఎంఎస్ఎంఇ పార్కులు ఏర్పాటుకు తగిన భూములను కలక్టర్లు గుర్తించగా 54 పార్కులకు శంఖుస్థాపన, ప్రారంభోత్సవాలు కూడా జరిగాయని వివరించారు.వీడియో కాన్ఫరెన్స్ లో ఇంచార్జ్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, సిపిఓ కే.శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ కె రామచంద్రారెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి.గీతా బాయి, డి సి హెచ్ ఎస్ పి సూర్యనారాయణ, జిల్లా సర్వే అధికారి జాషువా, వ్యవసాయ శాఖ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ రాయ్ పూర్ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే

విజయనగరం, ఆగస్టు 7,కేంద్రం ఏపీకి ఎనలేని ప్రాధాన్యమిస్తోంది. కీలక ప్రాజెక్టులను మంజూరు చేస్తోంది. ముఖ్యంగా రైల్వే తో పాటు జాతీయ రహదారులకు సంబంధించిన ప్రాజెక్టులను ఏపీకి కేటాయిస్తోంది కేంద్రం. భవిష్యత్తులో అమెరికా తరహాలో ఏపీ రోడ్లు ఉంటాయని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇటువంటి పరిస్థితుల్లో విశాఖ రాయ్ పూర్ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే నిర్మాణం పనులు వేగవంతం అయ్యాయి. ప్రధాని నరేంద్ర మోడీ 2022 నవంబరులో ఈ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. మొత్తం 464 కిలోమీటర్ల దూరం ఉన్న ఈ రహదారిని 2024 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే వివిధ కారణాలతో ఈ రోడ్డు నిర్మాణం పూర్తి కాలేదు. దీంతో ఈ ఏడాది డిసెంబర్ వరకు గడువు పొడిగించారు. అయితే తాజా పరిస్థితుల దృష్ట్యా వచ్చే ఏడాదికి ఈ పనులు పూర్తయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఎట్టి పరిస్థితుల్లో గడువులోగా రహదారి నిర్మాణ పనులు పూర్తి చేయాలని జాతీయ రహదారుల సంస్థ నిర్ణయించినట్లు తెలుస్తోంది.మూడేళ్ల కిందట ఈ హైవే నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి. ప్యాకేజీ 4 కింద విజయనగరం జిల్లా కంటకాపల్లి, విశాఖ జిల్లా సబ్బవరం మధ్య 19.562 కిలోమీటర్ల పొడవునా పనులు జరుగుతున్నాయి. అయితే ఓ రెండు కిలోమీటర్లు మినహా రోడ్డు పనులు తుది దశకు వచ్చాయి. రూ.638 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఈ ప్యాకేజీ పనులు జరుగుతున్నాయి. మరోవైపు ఉత్తరావల్లి కంటకాపల్లి మధ్య రెండు కిలోమీటర్ల హైవే పనులు ఇప్పటివరకు మొదలు పెట్టలేదు. అయితే ఇక్కడ పరిహారం సమస్య ఉంది. నిర్వాసితులు కోర్టుకు వెళ్లారు. కోర్టు పరిధిలో ఉండడం వల్లే ఇక్కడ రోడ్డు పనులు ప్రారంభం కాలేదు. ఇంకోవైపు విశాఖ అరకు నేషనల్ హైవే పక్కన గాంధీనగర్ దగ్గర లింక్ రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. అలాగే కొత్తవలస కిరుండాల్ రైల్వే లైన్ పై ఫ్లై ఓవర్ నిర్మాణం కూడా జరుగుతోంది.ఇదే మార్గంలో గులివిందాడ, కొండ దాబాలు ప్రాంతంలో నేషనల్ హైవే పనులు నిలిచిపోయాయి. అక్కడ టోల్ ప్లాజా నిర్మాణం వల్ల పనులకు ఆటంకం కలిగింది. సమీపంలో బ్రిడ్జి నిర్మాణం కూడా ఆగిపోయింది. అయితే విద్యుత్ లైన్ల మార్పు, భూ సేకరణ సమస్యల వల్ల ఆగినట్లు తెలుస్తోంది. వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించి పనులు మొదలు పెడతామని అధికారులు చెబుతున్నారు. గులివిందాడ దగ్గర్లో 400 కె.వి విద్యుత్ లైన్ మార్చాల్సి ఉండగా.. దీనికి అనుమతులు రావడంతో త్వరలో పనులు మొదలు పెడతామంటున్నారు అధికారులు. బ్రిడ్జి కోసం హైవేకు ఇరువైపులా స్తంభాలు వేశారు. అయితే అక్కడ 400 కే.వి విద్యుత్ లైన్ ను మార్చాల్సి ఉంది.విశాఖ నుంచి రాయపూర్ వరకు నిర్మిస్తున్న ఈ రహదారి.. మధ్యలో విజయనగరం, పార్వతీపురం మన్యం మీదుగా వెళుతుంది. మధ్యలో ఒడిస్సా కూడా ఉంటుంది. ఈ హైవే అందుబాటులోకి వస్తే ఒడిస్సా తో పాటు చత్తీస్గఢ్ వెళ్లేందుకు ప్రయాణించే సమయం తగ్గుతుంది. 12 గంటల్లో కాకుండా ఆరు గంటల్లోనే వెళ్లొచ్చు. విశాఖ నుంచి పారిశ్రామిక ఉత్పత్తులు, వనరులు తరలించేందుకు ఎంతగానో దోహదపడనుంది.



# సెప్టెంబర్ 1 నుంచి కొత్త బార్ పాలసీ

విజయవాడ, ఆగస్టు 7, మద్యం పాలసీ అనగానే దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలైనా ఆదాయం గురించి చూస్తాయని... కానీ మద్యం పాలసీ అంటే ఆదాయమే కాదని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజల ఆరోగ్యమే ముఖ్యమనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని స్పష్టం చేశారు.ఆల్కహాల్ కంటెంట్ తక్కువ ఉన్న మద్యం ద్వారా మద్యం వినియోగదారుల ఆరోగ్యాన్ని చాలా వరకు కాపాడవచ్చు అని సీఎం అన్నారు. మద్యం పాలసీ అంటే ఆదాయం మాత్రమే అని భావించొద్దని...ప్రజల ఆరోగ్యాలు ప్రధానమైన అంశమనే విషయాన్ని కూడా గుర్తుపెట్టుకోవాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని మద్యం కారణంగా కొన్ని లక్షల కుటుంబాలు నష్టపోయాయన్న విషయాన్ని గుర్తుచేశారు. పేదల ఇల్లు, ఒల్లు గుల్ల కాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. సీఎం చంద్రబాబు సచివాలయంలో ఆబ్కారీ శాఖపై రివ్యూ చేశారు. మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ప్రస్తుతం ఉన్న బార్ పాలసీ గడువు తీరడంతో.... సెప్టెంబర్ 1 నుంచి కొత్త బార్ పాలసీ రావాల్సి ఉంది. అధికారులు సీఎంకు కొత్త పాలసీపై ప్రతిపాదనలు వివరించారు.మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన నివేదిక, ప్రతిపాదనల ఆధారంగా కొత్త పాలసీకి రూపకల్పన చేసినట్లు సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 840 బార్లు ఉన్నాయి. కొత్త పాలసీలో లాటరీ పద్దతి ద్వారా బార్లకు అనుమతులు ఇస్తారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ.35 లక్షలు, 5 లక్షల లోపు జనాభా ఉంటే రూ.55 లక్షలు, 5 లక్షల పైన జనాభా ఉంటే రూ.75 లక్షల చొప్పున లైసెన్స్ ఫీజు ఏడాదికి పెట్టాలనే సూచన మంత్రివర్గ ఉప సంఘం నుంచి వచ్చింది.కొత్త పాలసీలో అప్లికేషన్ ఫీజ్, లైసెన్స్ ఫీజు ద్వారా రూ.700 కోట్ల ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ప్రతి బార్ కు కనీసం 4 అప్లికేషన్లు రావాలనే నిబంధనను పెట్టనున్నారు. బార్ పాలసీలో కూడా గీత కులాలకు 10 శాతం బార్లు దక్కేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. లిక్కర్ షాపుల్లో ఎలా అయితే 10 శాతం వారికి ఇచ్చారో... అదే విధంగా బార్లలో కూడా ఆ వర్గాలకు బార్లు కేటాయించనున్నారు.పొరుగు రాష్ట్రాల పరిధిలో సరిహద్దుల్లో లిక్కర్ సేల్స్ పెరగడానికి గల కారణాలు కూడా అధికారులు సీఎంకు వివరించారు. ఏపీలో రేట్లు తగ్గడం, అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉండడం, నాణ్యమైన మద్యం దొరకడంతో మన రాష్ట్రానికి చెందిన మద్యం వినియోగదారులు ఇక్కడే మద్యం కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. దీంతో మన దగ్గర సరిహద్దు ప్రాంతాల్లోని లిక్కర్ షాపుల్లో సేల్స్ పెరగగా.... పొరుగు రాష్ట్రాల్లో సేల్స్ తగ్గాయని అధికారులు తెలిపారు.గతంలో మన రాష్ట్రంలో నాణ్యమైన మద్యం లేకపోవడం, అధిక ధరలు, మంచి బ్రాండ్లు దొరక్క పోవడం వల్ల పొరుగు రాష్ట్రాలకు వెళ్లి మద్యం తాగేవాళ్లని గుర్తు చేశారు. మరోవైపు దీన్ని సొమ్ము చేసుకోవడానికి అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చే వాళ్లని... ఇప్పుడు ఆ సమస్య లేకుండా పోయిందని అధికారులు చెప్పారు. అయితే ఇప్పుడు 12 జిల్లాల్లో పూర్తి స్థాయిలో ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటించామని... ఈ నెలలో మరో 8 జిల్లాలను ఇల్లిసిట్లీ డిస్టిల్డ్ లిక్కర్ ( ఐడి లిక్కర్) ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామన్నారు. సెప్టెంబర్ నాటికి మిగిలిన 6 జిల్లాలను కూడా ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని అధికారులు సీఎంకు వివరించారు.

# 14 శాతం విజయం

విజయవాడ, ఆగస్టు 7, సంపద సృష్టించి వాటితో పథకాలు, అభివృద్ధి పనులు చేస్తామని చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో చెప్పారు. తొలి ఏడాదిలో ఈ విషయంలో 14 శాతం విజయాన్ని సాధించారు. జీఎస్టీని వసూళ్లలో 14 శాతం వృద్ధి కనిపించింది. ఆంధ్రప్రదేశ్‌లో ఐదు సంవత్సరాల పాటు ఓ రకమైన నీరసం కనిపించింది. ప్రజలకు ఉపాధి ఉండేది కాదు. ఇసుక కొరతతో నిర్మాణాలు ఉండేవి కావు. ప్రభుత్వ పనులు లేకపోవడం, ఆర్థిక వ్యవహారాలు సాగకపోవడంతో వ్యవస్థ అంతా నీరసంగా ఉండేది. ఎవరిలోనూ ఉత్సాహం ఉండేది కాదు. చిరు వ్యాపారుల నుంచి పెద్ద వ్యాపారుల వరకూ అంతా ఉస్సూరుమంటూ ఉండేవారు. అక్రమ మద్యం వ్యాపారులు, ఇసుక స్మగ్లింగ్ చేసే బిజినెస్ మాత్రమే సాగేవి. వాటిని వైసీపీ నేతలు చూసుకునేవారు. కానీ వైసీపీని పాతాళంలోకి నెట్టేసిన ఏడాదికే ఏపీలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఎక్కడ చూసినా పనులు జరుగుతున్నాయి. ప్రజలకు ఉపాధి పెరిగింది. ఆర్థిక కార్యకలాపాలు ఊపందుకున్నాయి.ఆంధ్రప్రదేశ్ జీఎస్టీ వృద్ధి పెద్ద రాష్ట్రాల్లో అత్యధికంగా ఉంది. గత ఏడాది జూలైతో పోలిస్తే ఈ ఏడాది జూలైలో జీఎస్టీ వసూళ్లు 14శాతం పెరిగినట్లుగా తాజాగా లెక్కలు వచ్చాయి. మంత్రి నారా లోకేష్ ఈ విషయాన్ని సోషల్ మీడియాలో ప్రకటించారు. పెద్ద రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఏపీ ముందు ఉంది. జీఎస్టీని పెరుగుదల .. అంటే.. ఆర్థిక వ్యవహారాలు, లావాదేవీల్లో భారీగా పెరుగుదల ఉండటమే. ఇవి ఎంత ఎక్కువగా ఉంటే ప్రజలకు అంత ఎక్కువగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. వారికీ ఉపాధి అందుతుంది.ప్రభుత్వం తరపున అభివృద్ధి పనులకు ఖర్చు పెట్టే నిధుల్లో 30 శాతం వరకూ పన్నుల రూపంలో ప్రభుత్వానికే వస్తాయి. అందుకే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం ప్రభుత్వాలకు ఎంతో మేలు చేస్తుంది. ప్రస్తుతం అమరావతి, పోలవరం సహా రాష్ట్రంలో రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. నిధుల సమీకరణకు .. ఎన్ని మార్గాలుంటే అన్ని మార్గాల ద్వారా నిధులు సేకరించి పనులు చేయిస్తున్నారు. గ్రామాల్లో, నగరాల్లో చిన్న చిన్న సందుల్లోనూ సిమెంట్ రోడ్లు వేస్తున్నారు. ఇలాంటి పనుల వల్ల ఎంతో మందికి ఉపాధి లభిస్తుంది. ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుంది..ఏపీలో వ్యాపారవర్గాలకూ హుషారు వచ్చింది. గతంలో ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో..ఐదు వేలో.. పదివేలో అకౌంట్లలో వేసినప్పుడు ఆ డబ్బులతో మాత్రమే ప్రజలు కొనుగోళ్లు చేసేవారు. ఉపాధి అవకాశాలు తక్కువగా ఉండేవి. అయితే ఇప్పుడు అన్ని చోట్లా వ్యాపార వ్యవహారాలు పెరుగుతున్నాయి. రైతులకు ప్రభుత్వం తరపున మద్దతు లభిస్తోంది. మొత్తంగా ఏపీ ఇప్పుడు కాస్త తేరుకుంటోంది. గతంలోలా హుషారుగా పరుగెత్తేందుకు శక్తిని కూడదీసుకుంటోంది. మూడేళ్లలో ఎవరూ ఊహించనంత అభివృద్ధిని చేసి చూపించాలని ప్రభుత్వం పట్టుదలగా ఉంది. సంపద సృష్టి అంటే.. ప్రభుత్వ ఆదాయం పెంచడమే కాదు

# ప్లాస్టిక్ బాక్సుల్లో ఆహారం తింటున్నారా? మీ ఆరోగ్యాన్ని దేవుడు కూడా కాపాడలేడు!



చెడు కొలెస్ట్రాల్ సమస్య ఇప్పుడు చాలామందికి అతి పెద్ద సమస్యగా మారింది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ పేరుకుపోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయి .ముఖ్యంగా గుండెపోటు, చెడు కొలెస్ట్రాల్ సమస్యతోనే వస్తుంది. మన ఆహారపు అలవాట్లు, జీవనశైలి, ఒత్తిడితో కూడుకున్న జీవితం వెరసి లెక్కకు మిక్కిలి చెడు కొలెస్ట్రాల్ తో బాధపడుతున్నారు. ప్లాస్టిక్ డబ్బాలలో ఆహారం ప్రస్తుతం మనం చాలా హానికరమైన పరిస్థితుల మధ్య బ్రతుకుతున్నాం. ప్రతి దానికి మనం ప్లాస్టిక్ ను ఎక్కువగా వినియోగించడం మన ఆరోగ్యానికి, మన మనుగడకే ముప్పు తెస్తుంది. ప్లాస్టిక్ టీ కప్పులు, సంచులు, డబ్బాలు, టిఫిన్ బాక్సులు ఇలా ఒకటేమిటి, ఎక్కడ చూసినా మనం ప్లాస్టిక్ నే ఉపయోగిస్తున్న పరిస్థితి ఉంది. అంతేకాదు బయట హోటల్స్ లో ఫుడ్ ఆర్డర్ పెట్టుకున్న ప్లాస్టిక్ డబ్బాలలో వారు వేడివేడి ఆహారాన్ని పంపిస్తున్నారు. ప్లాస్టిక్ కంటైనర్లో పెట్టిన ఆహారంతో పేగులు డ్యామేజ్ స్కూల్స్, కళాశాలలకు వెళ్లే చిన్నారులకు కూడా ప్లాస్టిక్ కంటైనర్లలో ఆహారాన్ని పెట్టి పంపిస్తున్న పరిస్థితి ఉంది. అయితే ప్లాస్టిక్ కంటైనర్లలో పెట్టిన వేడివేడి ఆహారాన్ని తినడం ఎంత మాత్రం మంచిది కాదని పరిశోధకులు చెబుతున్నారు. ప్లాస్టిక్ డబ్బాలలో ఉండే మైక్రో ప్లాస్టిక్ వేడివేడి ఆహారాన్ని అందులో వేసినప్పుడు ఆహారంలోకి చేరి మన ప్రేగులలోకి వెళుతుందని ఇది మన ప్రేగులలో సున్నితమైన పైపొరను డామేజ్ చేస్తుందని చెబుతున్నారు. గుండె జబ్బుల రిస్క్ ప్లాస్టిక్ కంటైనర్లలో తినడం కారణంగా కంజెస్టివ్ హార్ట్ ఫెయిల్యూర్ రిస్క్ కూడా అధికంగా ఉంటుందని చాలా మంది పరిశోధకులు వెల్లడించారు. ప్లాస్టిక్ కంటైనర్లలో ఫుడ్ తినడం కారణంగా రక్తప్రసరణ దెబ్బతింటుందని, ఫలితంగా గుండెజబ్బుల ప్రమాదం పెరుగుతుందని కూడా హెచ్చరిస్తున్నారు. ఎవరైతే గుండెజబ్బులతో బాధపడతారో వారు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా ఆపేయాలని కూడా చెబుతున్నారు. క్యాన్సర్ రిస్క్ ప్లాస్టిక్ బాక్స్ లో ఉండే మైక్రో ప్లాస్టిక్ కడుపులోకి వెళితే క్యాన్సర్ వంటి ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం కూడా ఉందని హెచ్చరిస్తున్నారు. ప్లాస్టిక్ డబ్బాలలో తినే కంటే స్టెయిన్లెస్ స్టీల్ కంటైనర్లు ఆహారం పెట్టుకోవడానికి, తినడానికి చాలా మంచిదని చెబుతున్నారు. గ్లాస్ కంటైనర్లు వినియోగించినా మంచిదేనని చెబుతున్నారు. ప్లాస్టిక్ వాటర్ బాటిల్ కంటే కాపర్, స్టీల్ వాటర్ బాటిల్స్ వాడడం మంచిదని చెబుతున్నారు. పర్యావరణానికి అనుకూలంగా ఉండే టిఫిన్ బాక్స్ లను, కంటైనర్లను ఆహారాన్ని పెట్టుకోవడానికి తినడానికి వినియోగించుకోవాలని సూచిస్తున్నారు.

# ఆహారంలో దీనిని చేర్చుకుంటే రోగాలు పరార్!

చాలామంది రకరకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఉంటారు. నొప్పులు, వాపులు, జీర్ణ సమస్యలు ఇలా రకరకాల సమస్యలతో సతమతమవుతూ ఉంటారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఒక మంచి అద్భుతమైన పదార్థం . మీ ఆరోగ్యాన్ని పెంచడానికి ఇది ఎంతగానో దోహదం చేస్తుంది. ఇక ఆ పదార్థం ఏమిటి? దానిని ఎలా ఉపయోగించాలి? ప్రస్తుతం తెలుసుకుందాం. ఆహారంలో ఇంగువతో బోలెడు లాభాలు అనారోగ్యంతో బాధపడేవారు ఆహారంలో కొంచెం ఇంగువను చేర్చుకుంటే బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఇంగువ ఆహారం రుచిని బాగా పెంచుతుంది. శారీరక ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. ఇంగువ అనేక అద్భుత గుణాలున్న ఆయుర్వేద మొక్క నుండి తయారు చేస్తారు. ఫెరులా అని పిలిచే మొక్క కాండం, వేర్ల నుంచి వచ్చే రసంతో ఇంగువను తయారు చేస్తారు. ఇంగువతో నొప్పులు, వాపులు మాయం ఇంగువ పేగు కండరాలను బలోపేతం చేయడంలోనూ, గ్యాస్ సమస్యలను, కడుపు ఉబ్బరాన్ని తగ్గించడంలోనూ ఎంతో బాగా పనిచేస్తుంది, నొప్పులు, వాపులు వంటి సమస్యలను తగ్గించడంలో కూడా ఇంగువ ఎంతో కీలక భూమిక పోషిస్తుంది. ఇంగువలో యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఉంటాయి. ఇవి మన శరీరంలో ఫ్రీ రాడికల్స్ వల్ల శరీరకణాలకు కలిగే నష్టం నుండి మనలను కాపాడతాయి. శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం సాంప్రదాయ వైద్యంలో ఇంగువను ఆస్తమా, బ్రాంకైటిస్, దగ్గు వంటి సమస్యలను తగ్గించడానికి ఉపయోగిస్తారు. శ్వాసకోశ సమస్యలను తగ్గించటానికి ఇంగువ ఎంతగానో దోహదం చేస్తుంది. ఆహారంలో ఇంగువ తీసుకోవడం మాత్రమే కాదు, గోరువెచ్చని నీటితో కూడా ఇంగువను తీసుకోవడం వల్ల శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ప్రతిరోజు మనం ఇంగువను తీసుకుంటే అది మన రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఇంగువతో ఇన్ఫెక్షన్లు దూరం ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నెలసరి సమయంలో మహిళలు ఎదుర్కొనే అసౌకర్యాలను పరిష్కరించడంలో ఇంగువ ఎంతో బాగా పనిచేస్తుంది. ఇంగువలో ఉండే యాంటీ స్పాస్మోడిక్ లక్షణాలు మన గర్భాశయ కండరాలను బలోపేతం చేయడానికి సహాయపడతాయి. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలను ఆహారంలో భాగంగా చేసుకుంటే అనేక అనారోగ్య సమస్యలకు చక్కని పరిష్కారం లభిస్తుంది.



# శృంగార సామర్థ్యం పెంచి, మూడొందల రోగాలను తగ్గించే ఆకు ఇదే.. వదిలిపెట్టొద్దు!

ప్రకృతిలో మనకు నిత్యం కనిపించే అనేక చెట్లు మనకు ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తాయి. అలా ఆరోగ్యాన్ని ఇచ్చే వాటిలో ముఖ్యంగా మునగాకును గురించి తప్పక చెప్పుకోవాలి. మన ఆరోగ్యాన్ని బాగుచేసే సూపర్ గుణాలు మునగాకులో పుష్కలంగా ఉన్నాయి అంటే నమ్మి తీరాలి. మునగాకులో జబ్బులు తగ్గించే గొప్ప గుణాలు మునగాకులో 300 జబ్బులు నయం చేసే గొప్ప లక్షణాలు ఉన్నాయి అంటే అతిశయోక్తి కాదు. అంత గొప్ప గుణాలున్న మునగాకును చాలామంది ఆహారంలో భాగంగా చేర్చుకుంటున్నారు. మునగాకు గొప్పతనం తెలిసిన వారెవరు దానిని చాలా ముఖ్యమైన ఆహారంగా చూస్తారు. మునగాకు తో పచ్చడి, పప్పు ఇలా రకరకాలుగా మనం తినే ఆహారంలో చేర్చుకోవచ్చు. మునగాకును మన ఆహారంలో భాగంగా చేసుకుంటే అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.! మునగాకులో పుష్కలంగా పోషకాలు మునగాకులో విటమిన్ సి అధికంగా ఉంటుంది. మునగాకులో చాలా ముఖ్యమైన విటమిన్లు, మినరల్స్ మన శరీరానికి కావలసిన ఖనిజలవణాలు ఉంటాయి. అలాగే పొటాషియం, కాల్షియం, ఐరన్, ప్రోటీన్, అమైనోయాసిడ్లు కూడా మునగాకులో ఉంటాయి. మునగాకులో అత్యధిక పోషకాలతో పాటు ఔషధ గుణాలు బాగా ఉండటంతో ఇది అద్భుతమైన మెడిసిన్ లాగా పని చేస్తుందని చెప్పొచ్చు. మునగాకుతో ఈ ఆరోగ్య ప్రయోజనాలు మునగాకు అనేక రోగాలను నయం చేయడంలోనూ,మన శరీరంలో కండరాలకు శక్తిని ఇవ్వడంలోనూ బ్రహ్మాండంగా పనిచేస్తుంది. మన రోగనిరోధక శక్తిని పెంచి శరీరాన్ని రోగాల నుండి కాపాడుతుంది. రక్తపోటును మునగాకు గణనీయంగా తగ్గిస్తుంది. మునగాకులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ లు, అద్భుత గుణాల వల్ల శరీరానికి మేలు జరుగుతుంది. మన శరీరంలో ఉన్న చెడు కొవ్వును కూడా బాగా మునగాకు తగ్గిస్తుంది. మునగాకుకు రక్త నాళాలలో పేరుకుపోయిన కొవ్వును సైతం కరిగించే సామర్థ్యం ఉంది. డయాబెటిస్ కంట్రోల్.. నొప్పులు, వాపులకు చెక్ మునగాకుతో రక్తంలో చక్కెరను తగ్గించవచ్చు. డయాబెటిస్ ను అదుపులోకి తీసుకురావడంలో మునగాకు చాలా బాగా పని చేస్తుంది. మునగాకు ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధిస్తుంది. మునగాకు నొప్పులు, వాపులు, గాయాలను తగ్గిస్తుంది. మునగాకు మన మెదడులోని ఒత్తిడిని తగ్గించి ఆరోగ్యానికి కారణమవుతుంది. కంటి చూపు మందగించిన వారిలోనూ మునగాకు కంటి చూపుని మెరుగుపరచడానికి ఎంతగానో ఉపయోగపడుతుందికిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే ఇవి తప్పనిసరి.. మిస్ చేశారో మీ జీవితం ముగిసినట్లే!" మునగాకుతో శృంగార సామర్థ్యం పెంపు మునగాకు మగవారిలో శృంగార సామర్థ్యాన్ని పెంచుతుంది. వారానికి కనీసం రెండుసార్లు ఏదో ఒక రూపంలో మునగాకును తీసుకుంటే ఆరోగ్యానికి తిరుగుండదని చెప్తారు. ఎన్నో గొప్ప పోషకాలు, గొప్ప ఆరోగ్య గుణాలు ఉన్న మునగాకును ఆహారంలో భాగం చేసుకోండి. సంతోషంగా జీవించండి.



# మూత్రంలో ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా? అయితే అలెర్ట్!

మూత్ర విసర్జన ప్రతి మనిషికి చాలా ముఖ్యమైనది. మూత్రం రావడం, మూత్రం యొక్క పరిమాణం, దాని స్వభావం, మూత్రం యొక్క రంగు బట్టి మూత్ర విసర్జనను కొన్ని రకాలుగా వర్గీకరించారు. మూత్రం లక్షణాలను బట్టి మూత్ర విసర్జన సమస్యలను కూడా గుర్తించవచ్చునని వైద్య నిపుణులు చెబుతున్నారు. అతి మూత్ర విసర్జన సమస్య చాలామందికి మూత్రం ఎక్కువగా వస్తూ ఉంటుంది. ఇలా మూత్రం ఎక్కువగా రావడాన్ని పాలీ యూరియా అంటారు. మూత్రం అతిగా రావడం, పదేపదే మూత్రానికి వెళ్లాల్సి రావడం, మూత్రం పరిమాణం కూడా ఎక్కువగా ఉండటం వంటి లక్షణాలను పాలి యూరియా అంటారు. ఈ సమస్య ఎక్కువగా ఉన్నవారు డయాబెటిస్ బాధితులుగా మారతారు.! తక్కువ మూత్ర విసర్జన సమస్య మూత్రం తక్కువగా రావడాన్ని అనురియా అని చెబుతారు. అంటే ఒక మనిషి శరీరంలో ఒక రోజు తయారు కావలసిన మూత్రం కంటే తక్కువ మూత్రం తయారు అయితే ఆ పరిస్థితిని అనురియా అంటారు. అయితే మూత్రం తక్కువ రావడం శరీరం యొక్క డీహైడ్రేషన్ ను సూచిస్తుంది. ఇది కూడా అనారోగ్య సమస్య గానే పరిగణించాలి. మూత్రంలో అల్బుమిన్ అనే ప్రోటీన్ పోవటం శరీరంలోని వ్యర్థ పదార్థాలు పోవాలంటే ప్రతిరోజు మన శరీరంలో 300 నుండి 500 మిల్లీమీటర్ల మూత్రం తయారు కావాలి. అంతకంటే తగ్గితే దానిని అనురియాగా పరిగణించాలి. మూత్రపిండాలు సరిగ్గా పనిచేయకపోవడం వల్ల ఈ సమస్య వస్తుంది. మూత్రంలో అల్బుమిన్ అనే ప్రోటీన్ పదార్థం పోవడాన్ని అల్బుమినూరియా అంటారు. ఈ సమస్య నెఫ్రైటిస్, డయాబెటిస్, నెఫ్రోటిక్ సిండ్రోమ్, కొంతమందికి కాన్పుకు ముందు వచ్చే గుర్రపు వాతం వంటి సమస్యలతో వస్తుంది. 5 5 మూత్రంలో గ్లూకోజ్, రక్తం పోతే మనిషి శరీరంలో రక్తంలో ఎక్కువ గ్లూకోజ్ ఉంటే మూత్రంలో కూడా గ్లూకోజ్ పోయే పరిస్థితిని గ్లైకోసూరియా అంటారు. ఇక మూత్రంలో రక్తం పోయే పరిస్థితి ఉంటే దానిని హేమచురియా అంటారు. మూత్రపిండంలో రాళ్లు ఉంటే, మూత్రనాళాలకు గాయాలు అయితే లేదా ఏదైనా ఇన్ఫెక్షన్లు వస్తే ఈ సమస్య వస్తుంది. ఇక పుట్టుకతోనే మూత్రపిండాలు జబ్బుల వల్ల, మూత్రపిండాల క్యాన్సర్, ప్రోస్టేట్ సమస్యలు, చికిత్సల కారణంగా కూడా హెమచురియా వస్తుంది. ఖీవఇనీఎవనిటవట ఈనీతీ జనీబీ "జుట్టు రాలడానికి అసలు కారణం ఇదే? వారంలో ఎన్ని సార్లు తలస్నానం చేయాలో తెలుసా?" మూత్రంలో చీము, అనేక మూత్ర సమస్యలు మూత్రంలో చీము పోయే పరిస్థితిని పయూరియా అంటారు. ఇలాంటి పరిస్థితి ఉన్నప్పుడు నడుం నొప్పి, మూత్రం పోసే సమయంలో విపరీతమైన నొప్పి వస్తాయి. ఇది మాత్రమే కాకుండా మూత్రం రంగును బట్టి దాని కల్చర్ ను బట్టి, మూత్రం యొక్క సెన్సిటివిటీని బట్టి మూత్ర సమస్యలను నిర్ధారిస్తారు . ఇక ఇటువంటి అనేక మూత్ర సమస్యలకు నిర్దిష్ట కారణాలను గుర్తించి తదనుగుణంగా చికిత్స చేయాల్సి ఉంటుంది.



శ్రీచక్ర

శుక్రవారం ఆగష్టు 08 2025




# ఉస్తాద్‌లో పవన్ షెడ్యూల్ పూర్తి

## దర్శకుడు హరీష్ శంకర్ వెల్లడి



పవన్ కల్యాణ్ హీరోగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో రానున్న చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్' సినిమా కోసం అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్నారు.

తాజాగా వారికి దర్శకుడు గుడ్‌న్యూస్ చెప్పారు. ఈ సినిమాలో పవన్‌కు సంబంధించిన షెడ్యూల్ పూర్తయినట్లు- తెలుపుతూ ఓ ప్రత్యేక ఫొటో పంచుకున్నారు. ఇటీవలే 'హరిహర వీరమల్లు'తో పలకరించిన పవన్‌కల్యాణ్ అదే జోష్‌తో ఇప్పుడు 'ఉస్తాద్ భగత్‌సింగ్'ను పూర్తి చేశారు. ఆయన సపోర్ట్ వల్లే ఈ షెడ్యూల్ త్వరగా పూర్తయినట్లు- హరీశ్ తెలిపారు. ఈ సందర్భంగా పవన్‌పై ప్రశంసలు కురిపించారు. మాటిస్తే నిలబెట్టుకోవడం, మాట మీదే నిలబడడం.. మీరు పక్కనుంటే కరెంట్ పాకినట్లే అంటూ ఆయనతో దిగిన ఫొటోను పంచుకున్నారు. ఈ రోజును తన జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేనని దర్శకుడు తెలిపారు. పవన్ ఎనర్జీ సినిమాకు మరింత పవర్‌ను ఇచ్చిందన్నారు. సపోర్ట్ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం హరీశ్ షేర్ చేసిన ఫొటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇందులో పవన్ సింపుల్ లుక్‌లో కనిపించడంతో అభిమానులు షేర్ చేస్తున్నారు. 'గబ్బర్‌సింగ్' తర్వాత పవన్‌కల్యాణ్ - హరీశ్‌శంకర్) కాంబోలో రూపొందుతోన్న ఈ చిత్రంపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టు-కున్నారు. ఇందులో పవన్ కల్యాణ్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు. ఆయన సరసన శ్రీలీల, రాశీ ఖన్నా నటిస్తున్నారు. దేవీశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం పవన్ 'ఓజీ'లో నటిస్తున్నారు. సుజీత్ దర్శకత్వంలో గ్యాంగ్‌స్టర్ డ్రామాగా ఇది రానుంది.

# విశ్వంభరలో ఆషిక రంగనా పోస్టర్ విడుదల

మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న భారీ విజువల్ ఎక్స్‌పీరియెన్స్ మూవీ 'విశ్వంభర'. యంగ్ డైరెక్టర్ వశిష్ఠ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ ఫాంటసీ డ్రామా, ఇప్పటివరకు వచ్చిన ప్రతి అప్డేట్‌తో భారీ హైప్ క్రియేట్ చేస్తోంది. ఎం.ఎం.కీరవాణి సంగీతం అందిస్తుండగా, యూవీ క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఇందులో భాగంగా తాజాగా ఈ మూవీ నుంచి స్పెషల్ ట్రీట్ వచ్చింది. ఈ చిత్రంలో హీరోయిన్స్‌గా నటిస్తున్న ఆషిక రంగనాథ్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌కి వచ్చిన స్పందన చూస్తుంటే.. ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు. పోస్టర్ అదిరిపోయింది, ఆషిక కళ్ళలో మ్యాజిక్ ఉంది, విశ్వంభరకు మరో హైలైట్ ఆమె అవుతుందని ఫిక్స్ అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఆమె అందాన్ని, క్యారెక్టర్ డెప్త్‌ను హైలైట్ చేస్తోంది. చిరు సరసన త్రిషతో పాటు-, సెకండ్ హీరోయిన్ ఈ కన్నడ బ్యూటీ ఆషిక రంగనాథ్ నటిస్తోంది. ఈ సినిమాను అత్యంత భారీ స్థాయిలో రూపొందిస్తున్న యువీ క్రియేషన్స్, ప్రమోషనల్ స్ట్రాటజీలో కూడా కొత్తదనం చూపించబోతున్నారు. బర్త్ డే పోస్టర్‌తో మొదలైన ఈ ప్రమోషన్ రన్ ఇక నుంచి రెగ్యులర్‌గా సాగనుందని సమాచారం. భారీ సెట్‌లు, విజువల్ ఎఫెక్ట్స్, మైథలాజికల్ టచ్‌తో కూడిన ఈ సినిమాను వినాయక చవితి లేదా దసరా సీజన్లో విడుదల చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. అంతే కాదు ఎం.ఎం.కీరవాణి అందిస్తున్న సంగీతం మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఇప్పటికే బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్, రీసెంట్ గా 'హరి హర వీరమల్లు' వంటి సినిమాల్లో తన వర్క్‌కి ఇంటర్నేషనల్ గుర్తింపు తెచ్చుకున్న కీరవాణి.. ఇప్పుడు 'విశ్వంభర'కి సంగీతం అందిస్తుండటంతో మ్యూజిక్‌పై అంచనాలు భారీగానే ఉన్నాయి.






# సినిమా ఫెయిల్యూర్‌కు రివ్యూలు కూడా ఓ కారణం

## హీరోయిన్ మృణాళ్ ఠాకూర్

ఏదైనా ఒక సినిమా వచ్చిందంటే చాలు.. యూట్యూబ్ రివ్యూల, ట్విట్టర్ కామెంట్స్, ఇన్‌స్టా రీల్స్‌తో మైండ్ బ్లాక్ అంటూ ఇష్టం వచ్చిన రివ్యూ ఇస్తున్నారు. అసలు సినిమా ఎలా ఉందో తెలిసేలోపే.. 'ఫ్లాప్', 'ఓవరాక్టింగ్', 'బోర్' అంటూ ట్యాగ్‌లతో దండం పెట్టి ప్రేక్షకుల అభిప్రాయాలను దారి తప్పిస్తున్నారు ఈ ట్రెండ్‌పై ఇప్పటికే పలువురు హీరోలు, నిర్మాతలు నిప్పులు చెరిగారు. తాజాగా బాలీవుడ్ బ్యూటీ- మృణాల్ ఠాకూర్ కూడా ఇదే విషయంపై స్పందించింది. ఇటివల బాలీవుడ్ లో మృణాల్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' విడుదలైన మిశ్రమ స్పందన అందుకుంది. ఈ క్రమంలో మృణాల్ తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఫ్యాన్స్‌తో చిట్ చాట్ నిర్వహించారు. ఇందులో ఓ అభిమాని.. నేను నెగిటివ్ రివ్యూలు చూసి 'సన్ ఆఫ్ సర్దార్ 2' సినిమా చూడలేదు అంటూ కామెంట్ చేశాడు. దీనిపై ఆమె స్పందిస్తూ.. చాలా రివ్యూలు తప్పుదారి పట్టించేవిగా ఉంటున్నాయి. అందుకే రివ్యూలను నమ్మకుండా, మీరే సినిమా చూసి ఓ అభిప్రాయం ఏర్పరచుకోవాలి. ఒక్కోసారి సినిమా ఫెయిల్యూర్‌కి రివ్యూలే కారణం అవుతాయి అంటూ కుండ బద్దలు కొట్టేసింది. ఈ కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. రివ్యూలు చూసి ప్రేక్షకులు సినిమాకు వస్తే.. అసలు సినిమా ఆత్మను చూడకముందే దాన్ని ఖండించేసినట్లే అవుతుందని ఇండస్ట్రీలో చాలామంది నిపుణులు కూడా చెబుతున్నారు. అయిన కూడా వారి ఆగడాలు ఆగడం లేదు. ఇక ప్రజంట్ మృణాల్ వరుస చిత్రాలతో బిజీగా గడుపుతున్నారు.



# పృథ్వీరాజ్‌ను వదిలి షారూఖ్‌కు అవార్డా

## జాతీయ చలనచిత్ర అవార్డులపై విమర్శలు

జాతీయ చలన చిత్ర పురస్కారాల జాబితాలో ఉత్తమ నటుడి ఎంపికపై విమర్శలు వస్తూనే ఉన్నాయి. 2023లో విడుదలైన సినిమాలకు గాను ఉత్తమ నటుడుగా బాలీవుడ్ నటుడు షారుక్ ఖాన్, ఉత్తమ సపోర్టింగ్ నటుడిగా విజయ రాఘవన్, బెస్ట్ సినిమాగా భగవంత్ కేసరి సినిమాలు అవార్డ్స్ అందుకున్నాయి. అలాగే వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని విజేతలుగా ప్రకటించింది నేషనల్ అవార్డ్స్ జ్యూరీ. అయితే ఈ అవార్డ్స్ నేషనల్ జ్యూరీకి తలనొప్పులు తెచ్చింది. 2023 బెస్ట్ యాక్టర్ గా జావాన్ సినిమాకు గాను షారుక్‌కు ఈ అవార్డు ప్రకటించడం పట్ల విమర్శలు వస్తున్నాయి. అదే ఏడాదిలో మళయాళంలో పృధ్వి రాజ్ సుకుమారన్ హీరోగా ఆడు జీవితం అనే సినిమా వచ్చింది. ఈ సినిమాలో పృధ్వి రాజ్ నటనకు అవార్డు దక్కకపోవడంతో జ్యూరీపై విమర్శలు వచ్చాయి. వాస్తవంగా చూస్తే ఆడుజీవితంలో పృధ్వి రాజ్ సుకుమారన్ నటన అద్భుతంగా ఉంటుంది. బ్రతుకు తెరువుకు దుబాయ్ వెళ్లిన ఓ సామాన్యుడు అక్కడ ఎడారిలో అనుభవించిన నరకం అనుభవించే క్యారక్టర్ లో పృధ్వి రాజ్ అద్భుతంగా నటించాడు.

# మృణాల్ ప్రేమలో ధనుష్

## చక్కర్లు కొడుతున్న రూమర్స్

కోలీవుడ్ స్టార్ ధనుష్ ప్రస్తుతం సినిమాలతో పాటు వ్యక్తిగత జీవితంలోనూ మీడియా దృష్టిని ఆకర్షిస్తున్నాడు. ఇటీవలే ఆయన 'కుబేర' మూవీతో విజయం అందుకున్నాడు. ప్రస్తుతం స్వీయ దర్శకత్వంలో రూపొందుతోన్న ఇడ్లీ కడై మూవీ పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నాడు. హీరోగా మాత్రమే కాకుండా, దర్శకుడు, నిర్మాత, సింగర్‌గాను పేరు తెచ్చుకున్న ధనుష్ గురించి ఎప్పుడూ ఏదో ఒక రూమర్ నెట్టింట హల్‌చల్ చేస్తూనే ఉ ంటుంది. కొద్ది రోజుల క్రితం ధనుష్ సూపర్‌స్టార్ రజనీకాంత్ కుమార్తె ఐశ్వర్యతో 18 ఏళ్ల పెళ్లి జీవితానికి ముగింపు పలికిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ధనుష్ పేరుతో పలు కథనాలు వెలువడుతున్నాయి. ఒకప్పుడు మీనాతో పెళ్లి వార్తలూ అని చక్కర్లు కొట్టాయి. అయితే మీనా వాటిని ఖండిస్తూ, అలాంటి సంబంధమే లేదు, మా పాపను బాధించకండి అంటూ స్పందించారు. ఇప్పుడు బాలీవుడ్ నటి మృణాల్ ఠాకూర్‌తో ధనుష్ ప్రేమలో ఉన్నట్టు కథనాలు వెలువడుతున్నాయి. మృణాల్ పుట్టినరోజు వేడుకలో ధనుష్ ఆమెతో సన్నిహితంగా కనిపించడంపై, వీరిద్దరి మధ్య స్పెషల్ బాండ్ ఉందని టాక్ స్పీడ్‌గా స్ప్రెడ్ అయింది. చేతులు పట్టుకుని మాట్లాడుకుంటున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో లవ్ గాసిప్‌కు బలం చేకూరింది. ఇక మృణాల్ బర్త్ డే రోజే ధనుష్ ముంబైకి ప్రత్యేకంగా విమానంలో వెళ్లడం, మృణాల్, అజయ్ దేవగన్ నటించిన 'సన్ ఆఫ్ సర్దార్ 2' స్పెషల్ స్క్రీనింగ్‌కు హాజరవ్వడం ఈ పుకార్లకు మరింత బలం చేకూర్చింది. ధనుష్, మృణాల్ గతంలోను జంటగా కనిపించారు. తదుపరి చిత్రం 'తేరే ఇష్క్ మే' కోసం ఏర్పాటు- చేసిన పార్టీలో మృణాల్ సందడి చేసింది. కనికా షేర్ ధనుష్ సినిమా యూనిట్ తో కలిసి చిరునవ్వులు చిందిస్తూ ఫోటోలకు ఫోజులివ్వడంతో అప్పటి నుండే వీరిద్దరు డేటింగ్ చేస్తున్నారన్న రూమర్స్ గట్టిగా వినిపిస్తున్నాయి.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**